# THE BOOK WAS DRENCHED

UNIVERSAL
LIBRARY
OU_204770
UNIVERSAL
LIBRARY

**OSMANIA UNIVERSITY LIBRARY**

Call No. Accession No.

Author

Title

This book should be returned on or before the date last marked below.

# Apurva Sangha Samskaranam

(The Unprecedented Social Reform)

An Original Poem in Telugu

K. Gopaul Rau

Annas 12

# NOTICE

**Chandrarekha Vilapam—**

By Kuchimanchi Jagga Kvai. The Crown of Humorous Poems. A Unique Parody and Satire in the Telugu Language. Amended and Edited by K. Gopaul Rau. Second Edition.

Price Rs. 0-[illegible]-[illegible]

**Vasantasena—**

By K. Gopaul Rau. An Original Lyric Poem in Telugu. A Parallel to Goldsmith's Hermit. Approved by the Madras Text-book Committee as suitable for school use. Second Edition.

Price Rs. 0-[illegible]-[illegible]

**Niti Katha Sangraham—**

By K. Gopaul Rau. A metrical Version of some Æsop's Fables in Telugu, with Illustrations and Glossary. Approved and largely used as a text-book for Lower Secondary Classes. Eighth Edition. Twenty third Thousand.

Price Rs. 0-[illegible]-[illegible]


**Valmiki—**

By K. Gopaul Rau. An Original Drama in seven Acts. The transformation of the life of Valmiki from Robber to Saint is wonderfully depicted.

(In the Press.)

**COPIES CAN BE HAD OF THE VISALYA DEPOT**

**4, Acharappan Lane, George Town, Madras**



# అపూర్వ

# సంఘసంస్కర్త్రిణులు

కాళ్లకూరి గోపాలరాయ ప్రణీతము

క॥ "వినఁదగు నెవ్వరు సెప్పిన,
వినినంతనె వేగపడక వివరింపఁదగున్;
కని కల్ల నిజము దెలిసిన
మనుజుఁడె పో నీతిపరుఁడు మహిలో సుమతీ!"

ప్రకాశకులు: విశేల్యాన్ డిపోవారు

1/4, ఆచారప్పన్ సందు, జార్జి టవున్, మద్రాసు, 1925.

వెల 12 అణాలు

శ్రీరస్తు

# ఉపోద్ఘాతము

హిందూదేశములో హేళనకావ్యములు మెండుగా లేవు. "ఆదరపరిహాసవాక్యములు" మనకు సహజములు గావేమో! మోటుసరస మున్నది గాని, దానికిని వచ్చి తిట్టుకును భేదము మిక్కిలి తక్కువ. ఈహేళనమునకు లక్ష్యములు మతము, సంఘచరిత్రము, తత్త్వము మొదలగు సర్వజనులకు సంబంధించిన విషయములైనను గావచ్చును; లేదా, స్త్రీపురుషు లెవరైనను గావచ్చును కూచిమంచి జగ్గకవి యొకానొక రాజును, అతని ప్రేయసిని నిరసించుచు నొక కావ్యము వ్రాసెను; దాని శైలి పచ్చి దూషణకుఁ దోడుపోయినది గాన నది విషయమునుబట్టి కాని, శైలినిబట్టి కాని, సరసరంజకము గాదయ్యెను. ఆంగ్లేయభాషలో "స్విఫ్ట్" అను మహోద్దండభావుఁడు మనుష్యప్రకృతి నామూలాగ్రము ఖండించుచు నతితీవ్రములు హృదయవిదారణములు నగు గ్రంథము లనేకములు వ్రాసెను. ఆయన ననుకరించుచు శ్రీ వీరేశలింగము గారు 'సత్యరాజు దేశయాత్రలు' మొదలగు వానిని వ్రాసిరి కాని, మనభాగ్యముకొలన వారి వాక్పారుష్యము నవలంబింపలేదు. ఫ్రెంచికవిమండలమునకు నాయకుఁ డనఁదగు 'వాల్టేరు' అను చిత్రవిచిత్రనవ్యభావవిలాసుఁడు మానవప్రకృతిని, నిజసమకాలికపాఖండ సంఘచరిత్రమును, క్రైస్తవమతమును, వినువారలు పట్టరాని నవ్వురీతిని సరళమగు హాస్యరసమును ప్రకటించుచు, మానభంగముఁ జేసి విడిచిపెట్టెను. ఈ మహనీయమూర్తినుండి నిరంతరధారగాఁ బ్రవహించు చిత్రపుటూహ లమానుషములు. తెనుఁగున స్వచ్ఛందముగ పరిహాసరసమును గొప్ప ప్రయోజనార్థమై ప్రయోగించినవారిలో ప్రథముఁడు నద్వితీయుఁడు నైన వాఁడు వేమన. అనేకవిధముల నీతఁడు వాల్టేరునకు సముఁడైనవాఁడు. పరిహాసమునందు పారుష్యము లేని పరిహాస ముత్తమము. అది వేమనకు స్వతస్సిద్ధము. శ్రీ వీరేశలింగము గారు నీక్రియయందు దక్షులు.

హేళనకృతుల ననేకు లనేకార్థముల నాపించియు, అనేకభావములచేఁ బ్రేరితులయ్యు వ్రాసెదరు. మూఢమతము, వేషధారితనము

ఇత్యాదికౌటిల్యములకు వేమన శత్రువు; వాఙ్మయలోకహితప్రారంభుఁడు; క్రైస్తవమతము, పూజారులదాడి, రాజులనిరర్గళాధికారము మొదలైనవి మనుష్యమహావృక్షమునుబట్టి పీడించెడు చీడలని యెంచి, వానిని విధ్వంసముచేయఁ గంకణముఁ గట్టిన జగద్బాంధవుఁడు. స్విఫ్టునకు మనుష్యజాతి యన్ననే యసహ్యము. మృగములు మనకన్న మేలైన జీవితములు గలవి యనివారి యభిప్రాయము మనుష్య ప్రకృతిని సంస్కరించుట యన, వారి యభిమతము ప్రకారము, పాసంగనియోజన; నిర్మూలించుటయే కర్తవ్యమఁట! అట్లగుట మానవస్వభావమందలి ప్రతిదుర్గుణమును బాగుగ విప్పిచూపి, సుగుణముల మఱుఁగుపెట్టి, మనలను రాక్షసపిశాచాకృతులఁ దీర్చి, దుస్సహులఁ జేసినాఁడు.

ప్రకృత మీ 'అపూర్వసంఘసంస్కరణ' కర్త యగు శ్రీగోపాలరావు గారి యూహాపోహలను గూర్చి నేనేమియుఁ జెప్పఁజాలను. బహుశః హిందూదేశపు దుస్స్థితిని జూచి మనసు నొచ్చి కాయకాయఁగా కాఠిన్యము వహించిరి కాఁబోలు. కొందఱు తమకుఁ గష్టము వచ్చినపుడు లోకమును నిందింతురు. తమకు దుఃఖమైనపుడు తమ నేరమే యని భావించువారి సంఖ్య యత్యల్పము. ఇతరుల ఐశ్వర్యమును జూచి కలుషించువా రనేకులు. పాపుఁడో యపాపుఁడో యా జీవుఁడు సుఖపడుచున్నాఁడు గదా యని సంతోషించువారి సంఖ్య యత్యల్పము. కొందఱు తమ కెన్ని మంగళములు సమకూడినను దేశము హీనదశం గాంచియుండుటను జూచి సహింపఁజాలని రోషము వహింతురు. మఱికొందఱు తమకును పరిదీకరింపరాని యేదో యొక విధమగు నసంతృప్తిపాలై నిష్కారణముగ నందఱను గఱపఁబోదురు. ఈ ప్రపంచమున ప్రత్యక్షముగ ప్రత్యంతమునందును న్యాయము ప్రవర్తిల్లదే గని కొందఱు మనసు మెత్తనివారు నొచ్చినవారై 'ఈపాడులోకములో న్యాయ మున్నదా, దేవుఁ డున్నాఁడా?' యని యార్తనాదముఁ జేయుదురు. మన కవిగారును ఇట్టి హృదయాందోళనము లేనివారు కారు:

తే. "యోగ్యులకు శిక్ష, మఱి యయోగ్యులకు రక్ష:
ఏమి యీ వైపరీత్యము? సృష్టికర్త
కలఁడె? ఉన్నచో వానికిఁ గలదె బుద్ధి? ." (ప. ౧)

తే. "అల్పుఁ డొనరింప నది భాగ్య మనఁగఁ బరఁగు,

అధికుఁ డొనరింప వది శౌర్యమై రహించు;
కర్త్రవస్థానుసరణి లక్ష్యములె కాని,
మంచిచెడ్డలు గలవె ప్రపంచమందు ?" (ప. ౪౧)

వీరికి ముఖ్యముగ నాగ్రహము గల్గించునది మన జనుల స్వప్రయోజనపరత్వము. సంఘసంస్కర్తలు, దేశభక్తులు, మతోద్ధారకులు మొదలగు పెద్దలందఱు వేషధారులు, కపటచిత్తులు! వారు ధనమునో పదవినో యాశించి పనిచేయుచున్నట్లు నటించువారు!! త్రికరణశుద్ధిగ పలికిన వాక్యము ననుష్ఠించువారు లేనే లేరు!!! మన జాతి యంతయు నీరీతిని క్రుళ్ళి కంపెత్తుచున్నదనుట నా యుక్కిన కింకను దప్పులేదు. ఇకముందును దప్పకుండును గాక! ఈ కవి యింత పరిహాసముగ హిందూజనులకు నీతిబహిష్కారముఁ గల్గించి యుండుట కేమి కారణము లుండవచ్చును? తాను దేశభక్తుఁడు; ఇతరులు కపటోపాయ లౌకురో కారో, తాను శక్తికొలఁది హృదయపూర్ణముగ దేశశ్రేయమును గోరినవాఁడు. అట్టివానికి స్వప్రయోజనపరులను జూచినప్పుడు కోపము రాకమానునా? మఱియు నిస్వార్థదురంధరులు దేశాభివృద్ధి పేర నిజాభివృద్ధిని మాత్రము సేకూర్చుకొను జిత్తులమారులై యున్న నతని హృదయము మండకుండునా? ఇదియే ముఖ్యకారణ మని నా నమ్మిక. అయినను వీరు సంఘతత్త్వము నింకను నెక్కువగ పరిశీలించి యుండి రేని, ఇంత నిరంశయము నిష్ఠురమును దాల్చియుండ రని తోఁచెడిని. ఎట్లన, మనుష్యుల ప్రవృత్తియందు గణింపవలసిన యంశములు మూఁడు: పరమార్థము, కార్యము, భావము అనునవి. దృష్టాంతము: దేశభక్తిచేఁ బ్రేరితుఁడై స్వారాజ్యసిద్ధి వడయఁగోరి యొకానొకఁడు బాంబువేసి యొక ముసలిదానిని జంపినాఁ డనుకొందము. ఇందు పరమార్థము స్వారాజ్యము; భావము దేశభక్తి; ఇఁక కార్యమన్ననో ముసలమ్మ మరణము! మొదటివి రెండును మంచివి; మూఁడవ దగు బాంబు ప్రయోగము నింద్యము, నిరర్థకము. అనఁగా భావము మంచి దయ్యును కార్యము చెడ్డది కావచ్చును. ఇఁక కార్యము మంచి దయ్యును భావము చెడ్డదిగా నుండవచ్చు ననుట యీ గ్రంథముఁ జదివినవారికి వేఱుగ నిరూపింపనేల? అర్థము, భావము, కార్యము మూఁటినిలో అన్నియు మంచివిగను, అన్నియుఁ జెడ్డవిగను, కొన్ని మంచివిగను, కొన్ని చెడ్డవిగను నుండవచ్చును. అట్లగుట 'దేనిని బట్టి జనుల తారతమ్యమును నిరూపింపవలెను' అను ప్రశ్న గలుగుచున్నది. మన కవిగారు భావములను బట్టి యని యందు రేమో! 'కార్య

ములను బట్టి' యని యేల యనఁగూడదు? బిరుదముల నాశించి ధనవంతుఁ డొకఁడు మదరాసులోని మృగములకును మనుష్యులకు నత్యంతోపయోగ మగునట్లు కొళాయిలు వేయించె ననుకొందము. అతఁడు దుర్భావముతోఁ జేసి నందుననే ప్రయోజనము తక్కువపడియెనా? మన దప్పి తీఱకపోయెనా? లోకమునకు భావములతో పని యేమి? పనియే గదా ముఖ్యము. సైనికుఁడే కోరికతో యుద్ధముఁ జేసిన నీ కేమి? వాఁడు చక్కఁగా యుద్ధము చేసిన నదియే చాలును. కార్యశూరుల లక్షణము కార్యములఁబట్టి గణించుట-యిరోపా ఖండమునకును హిందూదేశమునకును గల ముఖ్యతారతమ్యములలో నిది యొకటి. మనవారు తమ కన్నులకుఁ గనఁబడువానిని జూచి గణింపక "వాని భావ మేమి? ఏ యుద్దేశముతోఁ జేసినాఁడు?" అని అగోచరాంశములను కల్పించుకొనుచు, పొత్తు కలయిక లేనివారై యుండెదరు. ఇట్లు హృదంతరాళములలో గనులు త్రవ్వి యెత్తఁబోయినయెడల బ్రతుకు దుర్భర మగును సుఁడీ! ఇంగ్లీషు వా రిట్టి యోజనలకు మాటలకుఁ దొడఁగరు; కంటికిఁ గనఁబడుదానితో తృప్తిఁ జెంది విరమింతురు. మన సూక్ష్మదృష్టి వారికి లేదు. సంఘపరమైన దృష్టితోఁ జూచిన, కార్యముల కుండు గౌరవము భావములకు లేదు. పరమాత్మపరమైనదృష్టితోఁ జూచిన భావములు ప్రధానములేమో కాని, కార్యశూన్య సద్భావసమృద్ధి యే దేవునకు నింపు గాదు. మఱియు సంఘచరితమును నిర్ణయించుటలో తమతమ యనుభవముల కొలఁది తాము పోయినయెడల, పొరబాటులకు వీలు లేకపోదు. ప్రతివాని దృష్టియు పరిమితచక్రమున తిరుగునదియు; తమతమ కష్టసుఖముల చేతను స్వభావముచేతను వికారము గాంచుచుండునదియు. సంఘము మొత్తము మీదఁ మేలుఁ జెందినదా కీడుఁ జెందినదా యను విచారణకాధారము దేశచరిత్రము. ఇండియా దేశము ఈ ముప్పది నలువది యేండ్లలో ముందునకు వచ్చెనా, వెనుకఁబడెనా యని మన కవి గారు యోజించియుండిన యెడల నింత పశ్చాత్తాపకర మయిన ప్రతిమను చిత్రించియుండరు; చిఱునవ్వులు కొన్ని యా మొగమున మొలకలెత్తియుండును!

ఇట్లనుటచే నీ గ్రంథమునం దనాదరబుద్ధి గలవాఁడ ననుకొనకుఁడు. ఇది మిక్కిలి శ్రేష్ఠమైన పుస్తకము. శీలమునకు వృద్ధిఁ దెచ్చును; మాయదారి దొంగతనములకు మృత్యువువంటిది. మన దేశములో నిట్టి గ్రంథముల కవకాశము దట్టముగ నున్న దనుట విషాదముఁ బుట్టించెడు సత్యము. శ్రీ

గోపాల రావు గారి నిశితఖడ్గముయొక్క దీప్తులు తమస్సును విదళించు చున్నవి. ఈ క్రింది పద్యములలో సత్య మున్నదో లేదో వారే నిష్పక్షపాతముగ యోజింపుఁడు:

క॥ "తమ యేలుఁగని నానావిధ
యాములం దున్నతపదంబు లాసించి యన
ర్థము లెన్నియొ చేయుదు రా 'పె
దమనుష్యుల' మనెడువారు ధరణిని లేరే?" (ప. ౧౭)

తే॥ "పక్షకాంధపు లెందఱో బంట్లు నాకు,
పొగడుదురు వారు బహుళపగిది నన్ను;
పరులు నా గుట్టు వెలిసేసి ప్రాయము నెడల,
తిరిసి ప్రకటించకుండ నాకుఁ దెలుపుచుంద్రు." (ప. ౩౪)

తే॥ "అక్రమము గృహీతము మాటి యుపహృతంబొ
ప్రతి యానశ్యము లోకకోన్నతికి నెందు;
అట్టి క్రతి లేనివారు దాస్యమున మ్రగ్గి
నీచమైన యాజ్ఞను మన్నించు టొప్పు." (ప. ౪౩)

తే॥ "విద్యయును మతంబు ధర్మంబు వృత్తిమార్గ
మహితకార్యంబు లయి యమ్ముఁబడుటొప్పు;
ధర్మశాస్త్రంబు నత్యాశ్రితమును మతియు
మూలధర్మకబాధకంబు నగు టొప్పు." (ప. ౪౭)

బ్రాహ్మణులకును క్రిస్టవమిషనరీలకును సమానముగఁ జెందదగు దెబ్బయిది:

క॥ "మతవిషు నొరులకు సత్యము
హిత మని వారిన్ దమ ప్రవృత్తుల దాస్య
ప్రతుల నొనర్చుచుఁ దామ
ప్రతిహతరాజసము పూని వర్ధిలవలయున్." (ప. ౫౭)

ఇఁక బ్రిటిష్ సామ్రాజ్యలోపమో,

ఆ॥ "తనదు బాస నేర్పుటను నాకు మృగరాజు
బ్రమసి పంచకాధిపత్య మొసఁగె;
ఒరులు న న్నెదుర్పనోప రా యధికార
భయమువలన; దాన జయము నిజము." (ప. ౬౬)

తే॥ "కములు వీనులు నధికారిజనులె యనుచు

మృగవిభుం డౌరు దరికి రానీడు కనఁడు
వినఁడు నమ్మఁడు; కాన, సిగ్గును నభూర్తి
వదలుచెడ మా యొనర్పలేనిదియుఁ గలదె?" (ప. ౬౭)

అను పద్యములలో వెల్లడి యగుచున్నవి. ఇఁక స్విఫ్టుగారి కవనధోరణిఁ బడిన పద్యముఁ జూడుఁడు :

తే॥ "భూరిదాస్యంబును సజాతి ద్వేషమును
నైచ్య మనియెడి సహజగుణత్రయంబు
మనుజులకు శ్వానములకు సమాన మవఁగ,
తేటపడకున్నె వారి జ్ఞాతిత్వ మిలను?" (ప. ౧౪౬)

మన తిశతక పద్యముల యనుకరణము నిం దందందుఁ గలదు :

తే॥ "పల్లరమునఁ బోయిన మున్ను బుర్ర మేఁకు,
కడవెఁడు జలంబు లున్నను గతుకుమొండు;
ఎటులో సింహాసనము లభియించుఁ గాక,
వెనుకటి గుణంబు మానునే శునకములకు ?" ప. (౧౫౩)

ఒకానొక పద్యము (౧౭౧) అసభ్య మనియు నాకుం దట్టుచున్నది. గోపాలరావు గారి మందు కోపము సహజసౌకుమార్యమును దహించు చున్నది కాఁబోలు! మనవారి నీచభావనల ప్రస్తావన పుస్తకమునం దంతట నిండియున్నది. అయినను గొన్ని పద్యములను దిలకింపుఁడు :

తే॥ "పత్రికలయందుఁ దమ పేరు పడఁగవలయు
శిలలపైఁ దమ నామంబు చెక్కవలయు
శిఫిఁ దమ విగ్రహము ప్రతిష్ఠింపవలయు
మృగపతి యొంటింగి బిరుదంబు లీయవలయు." (ప. ౧౭౪)

తే॥ "ఏవిధమునఁ జూచిన నిపు డెల్లయెడల
ఇవి కదా పెద్దలనువారి యాప్సితములు !
పదవికై వారు పడియెడి పాటె కాని,
కార్యగౌరవ మింతేని కానరాదు." (ప. ౧౭౫)

ఈ కవిగారి కెవ్వరు సరిపడినట్లు కానము. సంఘసంస్కర్తల మాత్రము వేఱుగఁ దిరస్కరింప నేల పూనిరో నా కర్థము కాలేదు. ఏలన, వీరి తిర స్కారమునకుఁ బాత్రులు గానివా రెవ్వరును లేరు :

తే॥ "విన్నవఁగ నేల ? కట్న మీకున్నఁ గవలె

కులము చెడే' దని వదరించు గురు లోకింత
ప్రజకు మతమును బోధించు పాపమునకుఁ
బోవునెడ నిట్టి నీతులు పుట్టఁగలవె ?" (ప. ౧౯౯)
తే॥ "తేరసాగ పెంచిన కండ తిమురు దీఱఁ
బని యొనర్పక సోమరితనముఁ బూని
మత మనుచు దేశహితవిఘ్నకృతు లొనర్చి
వారలు దురాశచే నధికారులట్లు." (ప. ౨౦౦)

వీరికిఁ బ్రాఁతది పనికిరాదు, క్రొత్తది మొదలేగిట్టదు; ఇఁక నేది పనికి వచ్చునో మనకుఁ జెప్పరు! ఇఁకముందు బయలువెడలు గ్రంథములలో ఖండనముతో పని చాలించుకొనక, సన్మార్గదర్శనముఁ గొంత కలిగింతురు కాఁబోలు.

ప్రకృతము ఆంధ్రదేశమున ప్రజ్వరిల్లుచుండు ప్రశ్నలనేకములు వీరు స్పృశించియున్నారు. ౧౬౮-వ పద్యములో ప్రభుమాన్యసంఘసంస్కరణమును నిరసించియున్నారు. ౧౫౯-వ పద్యము గ్రామ్యవాదముమీఁద దండెత్తియున్నది. ౨౨౦ భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణమునకు పోషకము. ౧౨౭ జాతీయవిద్యావిషయకమైన శంఖారావము. గ్రంథాంతమందు రాజభక్తి బుగిలొల్లుటకై శ్రీ చక్రవర్తిగారికి మంగళము పాడఁబడియున్నది.

మా జనులలోని లోపములు చక్కఁగ విమర్శించియున్నారు కాని, [illegible] ములను తెలుపఁ జూపరైరి.

౨౧౩-వ పద్యమున దారిద్ర్యమును దీర్చుట సంఘసంస్కరణమునకన్న ముఖ్యమైన పని యని వాక్రుచ్చిరి. సంఘనిర్మాణమునకును, దారిద్ర్యాపనోదనమునకును సంబంధములేదా? సంఘము ప్రాచీనరీతిని దృఢమ్ముగ నుండినచో, ఐశ్వర్యము విరోపాయందుఁబలె నిట వచ్చి వ్రాలనేర్చునా? ఆర్థికస్థితికిని సంఘస్థితికిని సంబంధములేదని వీరి యభిప్రాయమైయున్నయెడల, నేను ఖేదపడవలసినవాఁడను.

సంఘతత్త్వపరిశీలనము వీరియందంతగను పక్వము కామికి ఈ క్రింది పద్యమింకొక సాక్షి :

తే॥ "భూతదయ లేము సువ్రతపు స్థిరోన్నతు
లగుట ననుమాననసురక్షణార్థ మెల్ల
గాయమై కళంకమై పాడయిపలయా ;

పశుబలంబె బలంబుగఁ బరఁగవలయు." (ప. ౫౬)

'పశుబలము' వలయునన్న, జ్ఞానబలము ఐకమత్యము మొదలగు గుణ జాలమ్ము లెంత ఘనముగ నుండవలయునో పాశ్చాత్యుల నాగరకతను పరిశీలించినవారికిఁ దెలియును. [illegible] కోట్ల జనమును వశపఱచుకొని వారికెన్నఁడును దక్కియుండని [illegible] మూఁడు కోట్ల జనుల [illegible] కాధారము పశుబలమే కదా! పశుబలము మనకుఁ జాలి యుండెనేని, [illegible] లోకమును [illegible] గా నుండదా?

ఇట్టి [illegible] రెండును [illegible]. ఇది [illegible] !! ([illegible]) [illegible] 'సమా జము' [illegible]! [illegible] —అగ్నిసా[illegible]ము!

ఈకావ్యమున [illegible]. చెప్పెడి పద్యములు [illegible]. [illegible] ఎల్లరును [illegible]. [illegible] గ్రంథముల [illegible]. వారి [illegible] నలు [illegible].

[illegible]
29-6-16.

[illegible]

శ్రీరస్తు

# పత్రికాభిప్రాయములు

## ఆంధ్రచంద్రిక

అపూర్వసంఘసంస్కారము—ఈ గ్రంథము పద్యకావ్యము. తోఁక తెగిన నక్క తన నూతనాకృతిని గూర్చి తోడినక్కలకు బోధించుట, అందులో నొక నక్క ఖండించుట, మొదటినక్క భంగపడుట—ఇదియే కథాసారాంశము. కథ సామాన్యమయినను, ఇప్పటికాలపు మనవారల నుద్బోధించు నుద్దేశముతో వ్రాయఁబడినది. సాంఘిక రాజ్యాంగ విషయములు రెంటిని గూర్చి ఈ పుస్తకమునందు చేయఁబడిన చర్చలు గ్రాహ్యములు. ఈ పుస్తకము చదివినచో ప్రతివాఁడును తన యందుఁ గల లోపములకు తలవంచుకొని తన్నుఁ దా సవరించుకొనఁ బ్రయత్నించును. తోఁకలు బాసిన నాగరిక విద్యాధికులను ఇప్పటి కాలపు కొందఱు గిరిని తప్పిన నక్క, మన ప్రాచీనార్యుల చేత స్మృతులు నిల్పుదురు గాక! శైలి భావానుగుణము, సులభము, కడు రమణీయము. పద్యములు గీతములు కందములే. సామెతలలో వేమనశతకమును బోలి యంతకన్న ప్రౌఢతరముగ నున్నది. పుస్తకములోని ప్రతిపద్యమున కొక లక్ష యిచ్చినను ఎక్కువ గాదు. ఎన్నిమారులు చదివినను తృప్తి తీరదు. గ్రంథకర్త గారు ఆంధ్ర లోకమునకు చిరపరిచితులు అయిన కాళ్ళకూరి గోపాలరావు గారు—**10-2-1916.**

## ఆంధ్రపత్రిక

వాఙ్మయము మహావృక్షము. దీని శాఖలు తండోపతండములు. అందులోని మహాశాఖలు రెండు: గద్యపద్యములు. ఈరెంటియొక్క గుణములలో నొకదాని గుణంబు రెండవదాన నుండ దని కాని యుండరాదని కాని చెప్ప

సాహసింపఁగాకున్నను, గద్యప్రపంచము సామాన్యముగా విజ్ఞానవ్యాపకము, పద్యప్రపంచము సామాన్యముగా సంవేదనాసంస్కారకము. మానవస్వభావమున విజ్ఞానసంవేదనలు రెంటికిని ప్రత్యేకస్థానములు గలవు. విజ్ఞానవైరళ్యము లౌకికసామర్థ్యము నాపాదించును. సంవేదనాసంస్కారము హృదయపరిశీలనకుం బురికొల్పి లౌకికసామర్థ్యప్రయోగంబున మానవుని నడపింపఁగలుగును. అదియునుం గాక, సంవేదనావిజృంభణము ఆనందపరవశత్వంబునకు శ్రోతం గొనిపోయి ఆ పెద్దనార్యుని పుత్రికయగు నప్సరోవనితయొక్క వాక్యముల సార్థకంబు చేయు. మానవచిత్తాకర్షకంబై సంవేదనాసంస్కరణాపాదకంబై ఆనందలోకసంధాయకంబై తనరారునది కావుననే పద్యప్రపంచమును సర్వనాగరకజాతులును వాఙ్మయమున మిన్నగా నెన్నిచిన్ననాఁటినుండియు నిరంతరము పెనుచుకొనుచు వచ్చియున్నవారు. ఈపద్యప్రపంచమున నెన్నియో విభాగములు పొడసూపియున్నవి. అన్ని దేశములయందును వచనరచనను నిలువఁబెట్టుటకు సాధనములు పూర్వము లేమింజేసియు పద్యముముఖస్థముగా పరంపరగా నిలువఁగలది యగుటంజేసియు మొదటమొదట పద్యమే వాఙ్మయోపయోగము లన్నింటికి నుపయోగపడుచువచ్చెను. అందుచేతనే ధర్మశాస్త్రంబులుగూడ పద్యకావ్యములుగా వెలువడుట సంభవించినది. కావుననే మన లాక్షణికులు ప్రభుసమ్మితము లను నొక విభాగమును కావ్యప్రపంచమున నేర్పఱచుటయు నవసరమైనది. నిజముగా ప్రభుసమ్మితకావ్యప్రపంచములో హృదయరంజక మగు వ్యక్తులు చేరకపోలేదు. కాని, ప్రభుసమ్మితవాచ్యమే హృదయసంవేదనావిజృంభణమునకు తావులేకుండఁజేయుటంజేసి ఈభాగము పద్యప్రపంచమున చేరుట పద్యమునకు చిహ్నమాత్రమగు ఛందోగుణవిశేషంబున ననియే చెప్పఁదగియున్నది. ప్రభుసమ్మితములకు రెండవదిగ మన లాక్షణికులు సుహృత్సమ్మితమును నుడివిరి. ఈవిభాగము ధర్మశాస్త్రములవలె వట్టి యాజ్ఞాప్రపంచమును శిక్షణరక్షణా ప్రపంచమునుగాక, కాంతాసమ్మితమునం జేరు కావ్యప్రపంచంబువలెవట్టియానందదాయకంబు గాక, రెంటిని సమ్మిళితం బొనర్చుచున్నది. ప్రభుసమ్మితములు స్పష్టముగా శబ్దప్రధానములని ప్రతాప

రుద్రియకారుడుఁ వ్రాక్రుచ్చియున్నాఁడు. మనలాక్షణికులు సుహృత్సమ్మిత ములలో పూర్వేతిహాసమూలకమగు బోధను చేయు పురాణములను మాత్రము చేర్చియున్నారు. సుప్రసిద్ధవస్తువు కావ్యమున కాధార మయినయప్పుడు గూడ కథ విశేషభాగము స్వకపోలకల్పిత మగునేని, అట్టిదానిని కాంతా సమ్మితప్రపంచమున చేర్చినారు. పూర్ణముగా స్వకపోలకల్పితంబు లగునవి ప్రాచీనులు యామోదము నంతగా నందలేదు. ఆమోదము నందనిమాత్రమున ప్రాచీనులు స్వకపోలకల్పిత కావ్యములను రచియింపలేదని యభిప్రాయపడఁ గూడదు. కల్పితకావ్యములు కృత్రిమరత్నము లని వారు వ్యవహరించినను, కాదంబరికిని ప్రబోధచంద్రోదయంబునకును ఉత్తమగౌరవము నిచ్చుట మాత్రము తప్పలేదు. ప్రబోధచంద్రోదయంబు ననుసరించియు కాదంబరి ననుసరించియు ననేకరచనలు తరువాత వెలసియుండుట మన వాఙ్మయచరిత్రము నెఱింగినవార కందఱకును విదితమే. కల్పితకావ్య ప్రపంచమున కాదంబరి యొక తెగకు చేరుచున్నది; ప్రబోధచంద్రోదయము మరియొక తెగకు చేరుచున్నది. ప్రభుసమ్మిత సుహృత్సమ్మిత కాంతాసమ్మిత ప్రపంచముల గుణములను గ్రహించినట్టివారు ప్రబోధచంద్రోదయము సుహృత్సమ్మిత ప్రపంచమునకు చేరుననియు కాదంబరి కాంతాసమ్మిత ప్రపంచంబునకు చేరు ననియు నిర్ణయింపఁగలరు. స్వకపోలకల్పిత గ్రంథములలో ప్రభుసమ్మితములకు చేరునవియు లేకపోలేదు. అవి నీతిశాస్త్రములు. భర్తృహరి వేమన ఇత్యాదుల పద్యములు ఈవిభాగమున చేరు నని చెప్పఁదగియున్నది. ఈ రీతిగా స్వకపోలకల్పిత కావ్యప్రపంచమును గూడ మన లాక్షణికుల విభాగముల క్రిందికి చేర్పవచ్చును.

పాశ్చాత్యనిదర్శనములను బట్టి స్వతంత్రవాఙ్మయప్రపంచ మేర్పడుచుండు నీ దినములలో నీ విషయ మవశ్య విచారణీయమయి యున్నది. ప్రస్తుతచర్చనీయాంశమునకు కల్పితకావ్యప్రపంచమునందలి సుహృత్సమ్మిత విభాగపరిశీలన యవసరము. ఈవిభాగమునకు పాశ్చాత్యవాఙ్మయమందలి 'శాటైరు' అను నామమున నొప్పు విభాగము సరిపోవచ్చు నని చెప్పఁదగి

యున్నది. శాస్త్రైరునకు ముఖ్యలక్షణ మొకటి యున్నది. చదువుకొనువానికి తన గుట్టు లందువలన బయటపడవలయును కాని, అది తన్ను గురించి వ్రాయఁబడియున్న దని అతనికి కోపము జనింపరాదు. ఇంత చమత్కారముగా మన గుట్టు మనకే బయటపడుచున్న దను హాసము అతని వదనమున చూపట్టవలయును. పాశ్చాత్యప్రపంచమున నీ వాఙ్మయసాధన మెంతయు చక్కఁగా నుపయోగింపఁబడినది. వ్యక్తిలోపంబులనే గాక సంఘలోపములను గూడ ఆయా కాలముల కనువగురీతిని ప్రతిఫలింపజేయుటను అనేకులు మహాకవులు తమ ధర్మముగ నొనర్చికొనినవా రున్నారు. తుదకీ సాధనము వచనకావ్యంబులం గూడ నుత్తమపటుత్వము కలదిగా నొనర్పఁబడినది.

మన వాఙ్మయమునను ఈ పోకడ లన్నియును లేకపోలేదు, కాని అభివృద్ధి మాత్ర మిప్పటికీ సాధనమునకు హెచ్చుగా కలుగలేదు. ఈసాధనము ప్రత్యేకముగా నేర్పడిన దనియు చెప్పరాదు. ప్రబోధచంద్రోదయ ప్రశంస ఇదివఱకే చేసితిమి. అది సంఘమును సంస్కరింప నేర్పడినది. శుద్ధసాత్త్వికశాంతిరస మందు ప్రధానము. వ్యక్తసంగతి తీసికొందుమేని రామలింగేశశతకంబును చంద్రరేఖావిలాపంబును నీరెంటి నుదాహరింపవచ్చును. ఈరెంటి చరిత్రము చేతనే మన వాఙ్మయమున నీ *హాసప్రపంచమేల యభివృద్ధి కాలేదో వివరింపవచ్చును. రామలింగేశశతకమునకు ఉన్న గౌరవము చంద్రరేఖావిలాపంబునకు లేదు. కారణము దూర మరయ నవసరములేదు. రామలింగేశశతకమునందలి హాసము సాత్త్వికగుణభూయిష్ఠ మనుటకు రాదు గాని, రాజసగుణభూయిష్ఠ మనుటకు సందియము లేదు. చంద్రరేఖావిలాపములోని హాస్యము మహాతామసభూయిష్ఠము. దీనినే తిట్టుకవిత్వ మని మనవారు వ్యవహరించియున్నారు. సామాన్యమానవుఁడు తాత్కాలిక తామస మాగని నావరించియుండిననే తప్ప తిట్టుల వినుచుండఁజాలఁడు. అట్టి తిట్టుల తిప్పలు తాత్కాలికమాత్రము వేగ్గుస నశించును.

---

* హాస్య మను పదమునకు బోధిచే వికటమాత్ర మర్థమగుటచే హాస మని యిప్పట్టున వ్యవహరింతుము.

ఆంగ్లమునను ఇట్టి గతి హాస్యరచనకు తప్పలేదు. ఉత్తమహాస్య ప్రబంధకర్త లనిపించుకొనిన పోవుస్విఫ్టుల రచన లెన్నియో నేఁడు మూలపడిపోయినవి. వారు సంఘము నుద్దేశించి చేసిన రచనలను చదువువా రిప్పుడు ఎందఱో లేరు కాని స్విఫ్టు వ్రాసినవానిలో సాత్త్వికతరములను అడిసనును అతని యనుసారులును వ్రాసిన సాత్త్వికహాస్యరచనలను నేఁటికిని జనరంజకములుగా నున్నవి. మన దేశమున నొకప్పుడు వెలసిన ప్రహసనములకు విల లేకపోవుటకును వాని తామస ప్రకృతియే కారణము. ఈ విభాగములు మాత్రమే కాక, వికటకవిత్వము నొండు గూడ ఈహాస్యప్రపంచమున చేర్పవచ్చును. దానినే మనవారు హాస్యమను పేరట వ్యవహరించియున్నారు. కావున, హాస్యప్రపంచమును నాల్గు తెగ లేర్పడుచున్నవి: సాత్త్వికహాసము, రాజసహాసము, తామసహాసము, వికటహాసము. ఇందులోను వ్యక్తిపాత్రము సంఘపాత్రము నను మఱియొక విభేదముచే ననిమిది తెఱంగులు చేయవచ్చును. అందులోను పూర్ణకావ్యములు, చిఱుకావ్యములు, గీతములు అను విభేదము గమనింపక తప్పదు. ఇవి యంతయు నాలోచించినయెడల తాత్కాలికమై సామాన్యముగా నశించిపోవు తామసహాస్యరచనను శాశ్వతవాఙ్మయాభివృద్ధిలో తప్పక త్రోసివేసినను, పదునెనిమిది రీతుల నవీనరచనకు ఎడ మిచ్చినవార మగుదుము. కావున నాంగ్ల కావ్య చర్చాధురీణులు ఈ సృష్టి వైపునకు ఎక్కువగా దృష్టి మరలింతురుగాక యని కోరుచున్నాము.

నేఁటిదినము మాయెదుట నుండు అపూర్వసంఘసంస్కరణగ్రంథము రాజసహాస్యప్రపంచమున చిఱుకావ్యముల తెగకు చేరుచున్నదని వ్రాయఁగలందులకు సంతసించుచున్నాము. ఈకావ్యమునకు వ్యక్తిదోష మాధారము కాలేదని చెప్పుటకు రాదు కాని, అయ్యదియు ఎవ్వరెవ్వ రెంతెంతవఱకు సమన్వయము తమకు తాము చేసికొనిన నంతంతవఱకు సూటిగా తాఁకున ట్లున్నది. సంఘదోషములతో చక్కఁగా పెనవేయఁబడియుండుటను జేసి ఈతెఱంగు వ్యక్తియే యుద్దేశింపఁబడినాఁడని చెప్పుటకు రాదు. ఇందు వ్యక్తిసంఘముల రెంటి ప్రసంశయు పీడరాని భంగిని పెరిగొనుచుండుటచేత

ఈ చిన్ని కావ్య మొక్కొకచో తామస ప్రకృతిం గనబఱచినయప్పుడుం గూడ నకా[illegible]తిన్యము సామాన్యముగా మితిమీఱిపోవుట తోఁచకున్నది. కావ్యమునందు కవి మన ప్రపంచంబును గుఱించి వ్రాయుచుం గూడ కథా నిర్వహణంబునకు నక్కలయు కుక్కలయు ప్రపంచము నుపయోగించుకొని మానవజాతిని వీనికినిదర్శనమాత్ర మొనర్పఁజేసి మహాభిమానపూరితులకుం దప్ప ఇతరులకు ఇది యొక చిత్రమగు కల్పితకథవలె పఠనీయంబై యొక్కొక వేళ సాత్త్వికహాసపు భ్రమనే కల్పింపవచ్చును. కావ్యరీతియం దిట్టి వివేకము చూపుటయే గాక, కవి ఈ చిన్న కావ్యమున వ్యక్తులయొక్కయు సంఘముయొక్కయు రాజకీయ సాంఘిక సాహిత్య దౌర్బల్యము నంతయు నేకకాలమున నపూర్వరీతిని బయటపెట్టనుంకించియుండుట ప్రశంసనీయము. ఇందలి రెండు ముఖ్యపాత్రల నోటినుండియే సర్వవిమర్శయు ప్రకటితమయి యున్నది. సమావేశసమయంబును కథాకాలముగ నిర్వచించుకొనినందున కవి తోఁక తెగిన జంబుకంబుచేతను వృద్ధజంబుకంబుచేతను రెంటిచేతను ఉపన్యాసరూపముగ ననేక వ్యక్తిలోపంబులను సాంఘికలోపంబులను చక్కగా బయటఁబెట్టఁగలిగినాఁడు.

కాని, విమర్శ యచ్చటచ్చట మితి మీఱి వెగటు పుట్టింపకపోలేదు:

"నేను జెప్ప. నాతఁడు చెప్ప, నీవు చెప్ప,
చెప్పచె ప్పని కుర్చీల చేరఁబడిరి"

అనునట్టి యుపహాస్యమును స్ఫురింపఁజేయు గ్రామ్యప్రయోగంబును,

"తమ యకృత్యముల్ విధివిహితములు గాఁగ
ఇంతులకు నెల్ల స్వాతంత్ర్య మిత్తుమనుచు
పెండ్లిఁ దాత్కాలికైచ్ఛికవిధిగ మార్చు
నరులఁ గొనియాడు నీకు మానం బె యుండు?"

అను కటు వగు నతిశయోక్తియును,

"వారి శీలం బెఱుంగక వట్టి విద్య
నేల పొగడెదు? పెక్కండ్రు డిగ్రీల ప్రక్క

డిగ్రీ యనుటకు గుర్తుగ డీని జేర్చి
కొనవలయు డిగ్రీ శీలంబు గుణుతు గాఁగ."

అను ఆంగ్లభాషా మిశ్రంబగు దొమ్మరగంతును,

"అఖిలపావన దేవాలయములు గూడ
జాగతానైశికములకు సాయపడఁగ'

అను రీతి నిరర్గళదోషార్ఘణంబులును ఈ చిన్ని గ్రంథమునందు కానవచ్చుట మాకుం జూడ కవితావిజృంభణమునకు సహకారులుగా కానరాలేదు. కవి యిట్టి లోపములను గాచికొనియుండిన బాగుండియుండును.

కవిత్వశైలి మిక్కిలి పటుత్వము కలదిగా నున్నది. వ్యర్థపదములను పరిత్యజించు ప్రయత్నము నీ కవి బహుజాగరూకతతో చేసియున్నాఁడనుటకు కావ్య మంతయు నిదర్శనముగ నున్నది. ఈ ప్రయత్నము చే కొంత లాలిత్య మచ్చటచ్చట తగ్గిపోయిన దనుటకు సందియము లేదు కాని, ఇంటింటికిని శతావధానులు వెలసి ఆశుకవిత్వము పెచ్చు పెరిగిపోయియుండు నిక్కాలమున వ్యర్థపదములనుండి కాచికొనుట సత్కవులకు విధి యగుచున్నది. ఈ యపూర్వ సంఘసంస్కరణరచనయందు ఆధునిక కవిత్వంబులమీఁద మరియొక విశేషంబును పొడగట్టుచున్నది. జాతీయంబులును లోకోక్తులును కొంచె మించుమించుగా పద్యపద్యంబునను కవి కురిపించినాఁడు. తాను లోకోక్తులకు వివరములుగనో సామ్యములుగనో రచించిన వాక్యములను మరల లోకోక్తులు కావలయు నను దీక్ష గ్రహించినాఁడా యేమి యను ననుమానము దోఁచు భంగిని స్వకల్పనలను కుదించినాఁడు. ఉదాహరణంబు లిచ్చుచు పోయిన మొదల గ్రంథ మంతయు ఎత్తి వ్రాయవలసివచ్చును. మచ్చునకు కొన్ని క్రమము పెట్టుకొనక సూచించిన చాలును:

'ఏడ నుండిన గుణము గ్రహింపవలయు'
'విఘ్నములు మోఁదు మించి గావించునెడల'
'చేసి చూపిన ప్రజను విశ్వాస మొదవు'

మొత్తముమీఁద కవి కొంతవఱకు వేమన ననుసరింపఁ దలంచినాఁడనుట స్పష్టము :

"పళ్లెమునఁ బాయస మున్నఁ బిల్లి నాఁకు;
కడవెడుఁ జలంబు లున్నను గతుకుచుండు;
ఎటులో సింహాసనము లభియించుఁగాక,
వెనుకటి గుణంబు మానునే శునకములకు?"

అను పద్యమును వేమన వ్రాసిన

క॥ "కనకపు సింహాసనమున
శునకముఁ గూర్చుండఁబెట్టి శుభలగ్నమునం
దొనరఁగఁ బట్టము గట్టిన
వెనుకటి గుణ మేల మాను వినురా సుమతీ!"

అను పద్యంబునకు ఈడుగా వ్రాయఁబోయినాఁడు. తారతమ్యము చదువరులకు స్పష్టముగుచునే యున్నది. అయినను గ్రంథ మంతటను ఈ ప్రయత్నము ఇట్టిరీతిని గాక ఆ వేమనయొక్క సంపుటీకరణోక్తి నుపాసించుటకై యొనర్పఁబడియుండుటంజేసి ప్రశంసనీయమే యగుచున్నది.

ఈనాఁటికి నూతనపథంబుగాఁ గాన్పించు వాసరచనా ప్రబంధమున కూచిమంచి జగ్గకవికృతచంద్రరేఖావిలాపమును సంస్కరించి ప్రకటించుటే గాక అంతకంటెను సభ్యమార్గమున పాశ్చాత్యకవుల యాదర్శముంచుకొని స్వకల్పితకావ్యమును నిర్మింపసమకట్టిన కాళ్లకూరి గోపాలరావు గారు ఆంధ్రవాఙ్మయ సేవకులలో గణనీయవర్గమునకు చేరుచున్నారు. ప్రారంభించిన తెన్నున నింకను బాగుగా పరిశ్రమ యొనర్చి కీర్తి గాంతురు గాక యని కోరఁదగియున్నది.—23-3-1916

## సుదర్శని

ఇది ముద్దులొల్క 251 పద్యములు గల గ్రంథము. వీరి కవిత్వము బహుధారాళమైనది. "కష్టమో నిష్ఠురమొ స్థలభ్రష్టమొండె" ఇత్యాది

స్థలముల ధర్మాధర్మ భేదము గమనింపనివడుపున నచ్చటచ్చట స్వల్పసందేహములున్న కవిత్వము ఎన్నఁదగినవానిలో నొకటియగుటకుసందియములేదు. ఈ గ్రంథమున విమర్శింపఁదగినది కవిత్వము కాదు ఇందలి విషయము ఇప్పటికాలమునకు ముఖ్యావసరమై యున్నది. ఇందు పక్షియొకటి ఎచ్చటనో ఇరుకుకొని ప్రాణముమీఁదకురాఁగా తుదకు తోఁక పోఁగొట్టుకొని బ్రతికి బయటపడి తరువాత తనజాతి పక్షులనుజేర్చి, తోఁకలుండుట ఫేషను గాదనియు అందఱును తోఁకలు తీసివేసి "త్యాగం" చేయవలెననియు సభలో నుపన్యసించుటయు, దానిపైని వాదోపవాదములు జరుగుటయు నిందు ముఖ్యాంశము. ఇందు ఇప్పటి అస్పృశ్యత సంఘసంస్కారములను గూర్చియు బాహ్యాడంబరములను గూర్చియు గతానుగతికత్వమును గూర్చియు చక్కఁగానుట్టంకరింపఁబడినది. మరియు ననేకమైన లోకనీతులు సూచింపఁబడినవి. గ్రంథవిస్తృతిభీతిచే విరమించుటయైనది. ఇందు అందందు కొన్ని పద్యములు సందర్భోచితమున కొంచెము క్లిష్టములుగాఁ జొప్పించున్నను మొత్తముమీఁద ప్రతిపద్యమును గుల్లబారుగా లేక రసప్రాగల్భ్యముగలిగియున్నది. అందఱును ముఖ్యముగా చదువఁదగిన గ్రంథము —15— 8— 19 8

## గ్రంథాలయసర్వస్వము

ఆంధ్రభాషయందు హేళనకావ్యము లంతగాలేవు. కాని కాలక్రమమున నాంగ్లవాఙ్మయసంసర్గమువలన మన సారస్వతమహావృక్షమునఁ గూడ నీ శాఖ తలయెత్తుచుండుట యెంతయు సంతోషదాయకము. హేళనకావ్యము లన నేమి? మానవస్వభావమును గాని మానవకార్యములను గాని విమర్శించి వానిని హాస్యాస్పదము గావించు గద్యపద్యకావ్యములకు హేళనకావ్యము లని పేరు కాని, వ్యక్తుల నిరసించుచు కేవలము పచ్చితిట్లకుఁ గడంగు గ్రంథమున కీ నామ మన్వయింపఁజాలదు. ఇట్టి గ్రంథము సారస్వతమున నొక స్థానము నాక్రమింప నర్హము. కావున, హేళనకావ్యమునకు చక్కనిభాషయు సరస మగు హాస్యరసమును ప్రధానలక్షణములు. సంఘమునందలి లోపముల నారసి వానిని వెల్లడిచేసి తన్మూలమున దాని

నైతిక సంరక్షణము గావించుట హేళనకారుని విధ్యుక్తధర్మము. కావున, అతఁడు సంఘవ్యక్తుల శీలపరిశీలనము చేసి, వారివారి లోపముల నెల్లలోకమునకు తెల్లము గావించి, వారియెడల నెల్లరకు నసహ్యము నిరసనము వొడమునట్లు చేయును ఇందు మూలమున హేళనకావ్యములు వినాశకారకములే గాని, ఉద్ధారకసాధనములు గావని విస్పష్టము కాఁగలదు. నూతన సౌధనిర్మాణమునకు పూర్వము ప్రాచీనగృహమును కూలఁద్రోయు శిల్పకారుని రీతి హేళనకారుఁడు కూడ సంఘోద్ధరణమున కత్యవసర మని మనము గుర్తెఱుంగవలెను. ఇతని పరిహాసోక్తులవలన మానవులు తమ వర్తనమును సవరించుకొందురనియు, అందుమూలమున వారికి నైతికాభివృద్ధి చేకూరు ననియు తలంచుట పట్టి భ్రమ. ఇందులకు మన యనుభవజ్ఞానమే తార్కాణము కాని, ఒక వ్యక్తియందలి లోపముల నితరు లనుకరించి సంఘమును చెఱుపకుండఁగ నిరోధింప యత్నించుటయే అతని ముఖ్యధర్మము. కావున, ఇట్టి హేళనకారుఁడు "ఖండనముతో పని చాలించుకొనక సన్మార్గదర్శనము కొంత కలిగింపవలె" ననువారు అతని ధర్మముల నెఱుంగరని వేఱే చెప్పనవసరము లేదు. మఱియు హేళనకారుని ప్రధానలక్షణము నిష్పక్షపాతబుద్ధి. అతఁడిట్టి పక్షపాతరహితభావముతో దేశమందలి లోపముల వెదకి లోకమునకు వెల్లడింపవలయును. అందుమూలముననే అతని కెవ్వరును సరిపడరు. ఏ యుద్యమమును అతని సంపూర్ణ ప్రోత్సాహమును పడయఁజాలదు. అందఱు మానవులయందును అన్ని యుద్యమములయందును కొంత సత్యమును కొన్ని లోపములును ఉండును గావున, అతఁడు ఆశయపూరితమానసుఁడై అందలి లోపములఁ దొలగించు నుద్దేశముతో వానిని జనులకు తేటతెల్లము గావింపవలయును అందుమూలమున "వీరికెవ్వరును సరిపడినట్లు గానము... వీరికిఁ బ్రాఁతది పనికిరాదు. క్రొత్తది మొదలే గిట్టదు; ఇఁక నేది పనికివచ్చునో మనకుఁ జెప్పరు." అను విమర్శనము అసంగతము, అప్రస్తుతము అని యెల్లరకును బోధపడఁగలదు.

ఈ "అపూర్వసంఘసంస్కరణ" మను గ్రంథ మొక హేళనకావ్య

ము. ఆంధ్రదేశమున ప్రఖ్యాతిఁ గాంచిన శ్రీ కాళ్లకూరి గోపాలరావుగారీ గ్రంథమును రచించిరి. ఈ గ్రంథ మన్నివిధముల నపూర్వముగ నున్నదని చెప్ప నగును. ఏల యన, గ్రంథకర్తలు సాధారణముగ తమ గ్రంథములకు స్వానుభూతిపూర్వక మగు నుపోద్ఘాతమును వ్రాయించి ప్రచురించుకొను చుండ, వీరు స్వతంత్ర భిన్నాభిప్రాయభూయిష్ఠముగా ప్రకష్టమంచి రామలింగారెడ్డిగారు వ్రాసిన పీఠికను చేర్చియుండిరి. మఱియు, వీరంతటితో తృప్తిఁజెందక, దానికి తగిన ప్రత్యుత్తరముగ "స్వవిషయము"ను మిగుల సామర్థ్యముతో వ్రాసి నూతనపంథ ననుసరించిరి. ఇఁక ముఖ్యమైన విషయమేమన: ఆంగ్లమున "సెటైరు" ననుసరించి వ్రాయఁబడిన స్వతంత్ర హేళన కావ్యములలో నిది మొదటి దని చెప్పవచ్చు. ఇదివఱకు వేమన అద్వితీయ హాస్యరస గ్రంథమును వ్రాసి యున్నాఁడు. కాని, అతనికి ఆంగ్లవాఙ్మయ సంపర్కము లేదు. రా. బ. వీరేశలింగము పంతులు గారు స్విఫ్టు ననుసరించి "సత్యరాజు దేశయాత్రలు" మున్నగువానిని రచించిరి గాని, అవి స్వతంత్ర గ్రంథములు గావు. మన కవి గారిని ఆంగ్లభాషాసంసర్గము మాత్రమే యీ గ్రంథరచనకు పురికొల్పిన దని మా యభిప్రాయము కాదు. వేమనశతకమును వీ రనుకరింప యత్నించినట్లు గ్రంథమున ననేకస్థలముల నులభముగఁ గానవచ్చుచున్నది. "చంద్రరేఖావిలాపము"ను వీరు సంస్కరించి ప్రకటించుటచే వీరి కీరచన పట్టుపడుట కా గ్రంథము కొంత తోడ్పడిన దని యూహింపవలసియున్నది. ఇఁక వీరేశలింగము గారి ప్రహసనముల ప్రభావమును గూర్చి వేఱుగ వ్రాయ నవసరము లేదు.

మతము, సంఘము, రాజకీయములు, వ్యక్తులు—ఇవి హేళనకావ్యములకు లక్ష్యములు. ఆంగ్లసారస్వతమున నిందులకు ప్రత్యేకముగ నుదాహరణము లగు హేళనకృతులు గలవు. కాని, మన వాఙ్మయమున ఈశాఖ బాగుగ వృద్ధి నొందకుండుటవలననో యింకే యే కారణమువలనో, ఆంధ్ర హేళన గ్రంథములయందు రాజకీయవ్యక్తులు ఇతరలక్ష్యము లన్నియు సమ్మిళితము లైనవి. "అపూర్వసంఘసంస్కరణము"న నున్న ఒంత యే

మన: ఈ నాలుగు లక్ష్యములను ఇందు కవి గారు మిశ్రితము గావించి యీ గ్రంథమునకు "అపూర్వ" నామము సార్థక మగుట కింకొక యవకాశము కల్పించిరి. ప్రత్యేక వ్యక్తుల శీలము దెలుపు భాగములును సంఘముస్థితిని తెల్లము గావించు పద్యములును రాజకీయపరిస్థితులను గూర్చిన కవి యభిప్రాయములును మతవిషయిక విమర్శనములును వేయేల, దేశక్షేమకరములగు సమస్తచర్చలును ఇందు కానవచ్చుచున్నవి.

ఇందు తోఁక గోల్పోయిన నక్క తోడినక్కలను తోఁకలు తెగఁగోసికొనుటకు ప్రోత్సాహపఱచుటయు, అందుల కొక వృద్ధజంబుకము ప్రత్యుత్తర మొసఁగి ఆ వాక్యముల పరిగణింపరా దని యెల్లర నిరుత్సాహపఱచుటయు కథాసారాంశము. హిందూదేశస్థితిగతులను గాంచి, దేశోపకారమునకని స్వార్థపరత్వచింతతో కృషి సలుపువారల నీ కవి గారు గ్రంథమున తీవ్రముగ నిరసించిరి. వీ రీ ఖండనమును సదుద్దేశముతో చేసిరని యీ క్రింది పద్యమువలన వ్యక్తము కాఁగలదు.

ఆ॥ "దీనికతన నెవ్వ డేని యాత్మప్రప
ర్తనము సంస్కరించుకొనినఁ జాలు;
అదియె నా శ్రమమున కక్షరలక్షలు
గాఁదలంచి ముదము గాంచువాఁడ."

ఈ గ్రంథమున కవి గారు స్వార్థపరత్వమును మనమునకు తనివితీఱ నిందించి, ఆత్మలాభమునకై దేశసేవ చేయువారలను నిందించిరి. ఇంతే కాని, దేశసేవ గావించువా రెల్లరును స్వార్థపరులే యని తలంచి వారి నెల్లరను కవి గారు తమ హేళనమునకు గుఱిచేయలేదు. మఱి, వీరు కార్యశూరులనే కాని వాక్శూరులను లక్ష్యము చేయ రని

"వ్రాఁతలను కూఁతలను గాదు చేఁతలందు
చూపవలయును మన: మనశ్శుద్ధి నెపుడు"

అను మాటలవలన తెల్లముగుచున్నది

వీ రెంతటి సద్భావముతో గ్రంథరచనకు మొదలిడినను, మానవస్వ

భావమును పరిశీలించిన కొలఁది దానియెడల వీరికి గౌరవము తగ్గి అందు నుగుణములే లేవనెడి యభిప్రాయము వీరికి కలిగినట్లు ఈగ్రంథమున నచ్చటచ్చటఁ గానవచ్చుచున్నది. ఈ పద్యమును తిలకింపుఁడు.

తే. "ధూర్తులును స్వార్థపరతైకమూర్తు లరయ,
ఎన్నఁడును మానవుల విశ్వసింపరాదు;
అన్నిటను వారు లోకమం దధమగుణులు"

ఇంతటి వాక్పారుష్యమున కవి గారు మానవస్వభావఖండనము గావించుట కేమి కారణమో? మానవసంఘ మింతటి దుస్థితి కింకను రాలేదనియు, అట్టి యవస్థ దానికి సంభవమైనయెడల నది సంస్కరింప దుస్సాధ్య మనియు మా యభిప్రాయము. మానవునియందు దైవస్వభావానుగుణములగు సుగుణము లుండుటచేతనే ప్రపంచము నిలిచియున్నది.

కాని, ఈ పుస్తకము దుర్నీతిమగ్నమునకు కుటిలస్వభావమునకు వజ్రాయుధమువంటిది. దీనిని చదివి యెల్లరును తమయందలి లోపములను గుర్తించునంతటి సామర్థ్యముతో కవి గారి గ్రంథమును వ్రాయుటెంతయు ప్రశంసనీయము. ఇందు కవి గారి చేతినుండి తప్పించుకొనినవారు గానరారు. న్యాయవాదులను గూర్చి,

"న్యాయవాదుల వగు నకృత్యములు గూడ
వాదమును ధర్మమును బాధపఱచు టొప్పు."

అని వ్రాసియున్నారు. నాగరకమున గూర్చి,

"లేని యోగ్యత ప్రకటింపఁబూను టొండె
నాగరకరక్షణాగ్రగణ్యము తలంప."

అని సెలవిచ్చియున్నారు.

జాతిభేదములను కవి గారిట్లు నిరసించిరి:

తే. "వర్ణభేదంబున సజాతివైర మూని
సర్వదా పరస్పరవినాశనము గోరి
కారణంబులు వెదకెడి క్రూరమతులు."

ఈ విధముగ నెల్ల విషయంబులను గూర్చియు తాము స్వతంత్రాభిప్రాయములను నిశ్చయముగ నొసంగి, పిమ్మట భాషాప్రయుక్తరాష్ట్రవిభజనము (౨౨౦) జాతీయవిద్యావశ్యకత (౧౨౮) మున్నగు ముఖ్యవిషయములను సరసముగ వివరించిరి.

శైలివిషయమున నీ గ్రంథమున కత్యుత్తమస్థానము నొసంగక తప్పదు. పద్యములు సహజధోరణిం గలిగి ధారాళముగ నున్నవి. చప్పిడి పద్యములు మచ్చునకైనను గానరావు. ఈ గ్రంథమునందలి పద్యము లనేకములు సామెతలుగ వాడఁదగినవగుటయు కవిత్వశక్తి ప్రాశస్త్యమును వెల్లడించుచున్నది. ఈ క్రింది పద్యపాదము లిందుల కుదాహరణములు:

"కాలు జారిన నగునారు కారె యొరులు?" (౧౦)

"క్రొత్తవింత ప్రాఁత రోఁత కాదె?" (౧౬)

"ఆత్మగౌరవ మొకటి నిరాకరింప

ఖ్యాతికై చేయరాని కార్యంబు లేదు." (౬౦)

ఇట్టి వెన్నియో గలవు. గ్రంథవిస్తరభీతిచే నింతటితో విరమించితిమి. ఇందు ఆంధ్రభాషయందలి సామెతల ననేకములను కవిగారు ధారాళముగ నుపయోగించియున్నారు. ఇందు ముఖ్యముగ నొక విషయమును గుర్తింపవలసియున్నది పద్యములయం దెచ్చట నొక్క యనావశ్యక మగు పదమైనను గానవచ్చుట లేదు. ఏ పదమును తొలఁగించినను పద్య మర్థము కాదు. ఇది గొప్ప లక్షణము; కావుననే ఇందలి పద్యము లొక్కవ్వాడు తిక్కన శైలిని జ్ఞప్తికిఁ గొనివచ్చుచుండును.

ఇట్టి యుత్తమగ్రంథమును రచించి శ్రీ గోపాలరావు గారు ఆంధ్ర వాఙ్మయాభివృద్ధికి తోడ్పడి రనుట కెంతయు సంతోషించుచున్నారము.—(మ. సాం.) స్వతీ సుసంపుటము, మూడు నాలుగు భాగములు, 1918.

# శ్రీ రస్తు

# స్వవిషయము

చిరకాలమునుండి యప్పుడప్పుడు కలిగిన సంవేదనావిశేషము లీ గ్రంథరూపమున వ్యక్తీకరింపఁబడినవి. నేను సర్వజ్ఞుఁడను గాను; కాననునంతమాత్రముతో తృప్తిపడువాఁడను కూడఁ గాను. మానవమాత్రులలో సర్వజ్ఞతయే యసంభవమని నా యభిప్రాయము. కవి ననెడి యహంభావమునైత మీ గ్రంథరచనకు కారణము కాదు. కాళిదాసు మొదలు బట్టువానివఱకందఱును కవులే. కవిత్వముపై నంతగా గౌరవము లేని యీ కాలమున మితియెక్కడిది? నాకు స్ఫురించిన కొన్ని విషయములను గూర్చి పాఠకులను స్వతంత్రాలోచనలోనికి దింపుటయే యీ గ్రంథముయొక్క ముఖ్యోద్దేశము.

కనుకనే, పరస్పరస్తుతిపరత్వముచే సమకాలికుల గ్రంథములందంధపరంపరగా ప్రకటింపబడెడి యుపోద్ఘాతములవంటి యుపోద్ఘాతమును గాక స్వతంత్రభిన్నాభిప్రాయభూయిష్ఠమైన యుపోద్ఘాతము నిందు చేర్చితిని. మొట్టమొదట ఉపోద్ఘాతము వ్రాయుటకు వ్యవధిలేని గ్రంథమునెడ తమకుఁ గల యభిప్రాయమును లేఖారూపమున తెలిపియు, చిట్టచివరకు పునఃప్రార్థితులై అమూల్యకాలహరణమునకును శ్రమకును సహించి గ్రంథానుగుణమగు నపూర్వధోరణి గల యుపోద్ఘాతము నను గ్రహించి నన్ను కృతార్థునిఁ గావించినందుకై మైసూరు మహారాజాగారి కాలేజి ప్రిన్సిపాలు ప్రకట్టమంచి రామలింగారెడ్డి, ఎమ్. ఏ, ఎక్. ఎస్. యూ., గారికి కృతజ్ఞతాపూర్వకమైన నా వందనము లిందుమూలముగా సమర్పించుచున్నాను. ఆంగ్లేయలేఖారూపకమైన వారి యభిప్రాయముకూడ, ఉపోద్ఘాతము నిమిత్తము వారిని రెండవసారి ప్రార్థింపక పూర్వమే, పుస్తకము వెనుక ప్రక్క ముద్రింపఁబడినది దానినిమాత్రమే చదువఁ గోరఁగలవారికి అదియును ప్రయోజనకారి కాఁగలదు.

ఇందు పత్రికాభిప్రాయములను ప్రకటించుటలో కూడ ఒక విశేషము కలదు. పై యుద్దేశముతోనే, సాధారణముగా సమకాలికు లొనర్చునట్లు దూషణభాగములను వదలివెట్టి బొట్లు పొడువక, నాకు లభించిన పత్రికాభిప్రాయముల న్నియు యథాతథాత్మకములుగా నచ్చొత్తించితిని. ఏతత్పత్రికాధి

పతులకు, విశేషించి దీర్ఘముగను సూక్ష్మముగను గ్రంథము విమర్శించి నందులకై ఆంధ్రపత్రికకు సంబంధించిన గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, ఎమ్. ఏ., గారికి నా వందనములు. గ్రంథమునం దత్యంతాదరము చూపి నన్ను మిగుల ప్రోత్సాహపఱచిన యాంధ్రచంద్రికాధిపతులకు కృతజ్ఞుఁడను.

గుణాగుణనిరూపణము పాఠకమహాశయుల కార్యము. ఎత్తువారి చేతి బిడ్డల యభిప్రాయములను గాని, పుచ్చకాయల దొంగ యనిన భుజములు తడవి చూచుకొనువారి యభిప్రాయములను గాని, అవివేకాభిప్రాయములను గాని, సాహసాభిప్రాయములను గాని ఎవరును పాటింపరు. ఒరులవఱకు పోనేల? నామట్టునకు నేనే పాటింపను. పరమార్థసూచకమైన యొకానొక పరిహాసోక్తి సజాతీయుఁ డగు నభిమానదృష్టికి దొమ్మరిగంతుగ తోఁచుటలో నాశ్చర్యమే మున్నది? నిజమాడిన నిష్ఠురముగ తోఁచుట సాధారణము. కాని, ఆర్జవపరాయణులగు ధీమంతులు కూడ పొఱపడుట కవకాశములు గలవు. వ్యాఖ్యాతలు గ్రంథకర్త యుద్దేశింపని గుణముల నారోపించుటయు అతనికి స్ఫురింపని దోషముల నిరూపించుటయు సాధారణము; అట్లే యతని భావములను సరిగా గ్రహింపలేక పోవుట కూడ సహజము. విశేషించి, క్రొత్తదారి త్రొక్కిన యీ గ్రంథము విషయమున ఇట్టి ప్రమాదముల కెక్కువ యవకాశము కలదు.

ఇది కథ కాదు, కావ్యము కాదు, చరిత్రము కాదు, శాస్త్రము గాదు; మఱియేమిటో నిర్ణయించుట నా పని గాదు. కాని, ఇందు వివిధలక్షణములును, విధివిరామములు లేకుండ, అనేక సందర్భములలో మిశ్రమమై యుండుట మాత్రము స్పష్టము. కావ్యగుణము లగు నతిశయోక్తి మొదలైన యలంకారములు చరిత్రమును శాస్త్రమును బాధించును; ప్రస్తరించి చూచినచో, ఇట్లే యితరగుణములు కొన్ని తక్కినవానిని బాధింపఁగలవు. ఒకానొకప్పుడు పరిహాసోక్తులు పరమార్థములుగను, పరమార్థములు పరిహాసోక్తులుగను పొడకట్టవచ్చును. ఈ సూత్రమును పాటింపనిచో, గుణగ్రహణపారీణులకు సైతము విపరీతార్థములు స్ఫురించుట యబ్బురము గాదు. ఇట్టి విపరీతాభిప్రాయములకుఁ గాని, నా ప్రతిజ్ఞ కతీతమైన విమర్శనలకుఁ గాని, నే నెంత మాత్రము నుత్తరవాదిని గాను. పై సూత్రము ననుసరించి సూక్ష్మదృష్టితో గ్రంథమును మఱియొకసారి చదువుకొనుఁ డనుటయే యట్టి విమర్శకులకు నా జవాబు.

ఇట్లనుటచే దురహంకారి నని భ్రమింపరాదు. స్వజ్ఞత నటించువారే కాని దురహంకారులు కాఁజాలరు. 'ఇటీవల దేశము బాగుపడుచున్నది; ప్రకృతలోపము లెత్తి చూపినచో, ఇంకను బాగుపడుట కెక్కువ యవకాశము కలుగు' నని పుట్టెఁడాసతో ఈ పుస్తకము వ్రాసిన నేను, నా దోషము లెవరేని యెత్తి చూపునెడల, సంస్కరించుకొనకుందునా? తప్పక సంస్కరించుకొందును. కృతజ్ఞతాపూర్వకముగ సంస్కరించుకొందును. సంస్కరణము పేర బలాత్కారముగ చేయఁబడెడి అకార్యములకును అవ్యక్తపుమార్పులకును విముఖుఁడనే కాని, సంస్కరణమునకు విముఖుఁడను గాను; ఎంతమాత్రమును గాను.

సంస్కరణ మనుష్ఠానైకసాధ్యము; దాని నాచరణములోనికి తెచ్చుటకు హేతువాదరూపక మైన బోధనము మాత్రమే యుత్తమసాధనము. వస్తువునందు గుణము గలదేని, వ్యాప్తికి బలాత్కార మనావశ్యకము. గుణమభావ మగునెడలనే, కుత్సితోపాయము లవశ్యము లగును. బలాత్కారముకన్న నధమ మైన కుత్సితోపాయము లేదు. అది, విశేషించి, వ్యక్తిస్వాతంత్ర్యమున కగ్నిసంస్కారమువంటిది. కనుకనే సర్వసంస్కరణములను కాల మొక్కటియే సహజముగ తీర్పఁగలదని వ్రాసితిని—అనఁగా శ్రవణమననాదులవలన జనుల మనస్సులు కాలక్రమమున పరిపక్వ మైననే కాని, సంస్కరణములు యథాయోగ్యములుగా పాఁదుకొని యాచరణములోనికి రా నని నా యభిప్రాయము. సంస్కరణమున కని—సంస్కరణమునకై కాదు—పాటుపడు స్వార్థపరమతులు కటికవా రంటినే కాని, సంస్కర్తల ననలేదు. బలాత్కారసాధనప్రయోగము మాత్రమే దూష్య మంటిని గాని, సంస్కరణోద్యమము కూడ దనలేదు.

కేవలబలాత్కారమే దూష్య మగునెడల, పశుబలప్రయోగమును గూర్చి ప్రత్యేకముగ చెప్పవలెనా? అనావశ్యకము. లోకవ్యవహారము ననుసరించి స్వార్థసంరక్షణమందును నష్టద్రవ్యలబ్ధికై యొనర్చు ప్రయత్నములందును పశుబలప్రయోగ మాపద్ధర్మముగను రాజనీతిగను యోగ్య మగునేమో కాని, అది యన్యథా యధమాధమము. కేవల ఘాతుకత్వము గుణము కానేరదు. పశుబలమున కుపబలముగా వలయునవి, వంచకత్వము కుట్ర మొదలగు దుర్గుణములే కాని, జ్ఞానైకమత్యాదిసుగుణజాలములు గావు. వంచకత్వమును కుట్రయు, దుర్వినియోగపడిన జ్ఞానైకమత్యము లైన నగునే కాని, కేవలజ్ఞానైకమత్యములు గావు.

ఇట్టి సందర్భములలో సంస్కరణవ్యాప్తికి బలాత్కారాదులంతటి దుష్టసాధనములను ప్రయోగించుట కేమి కారణ ముండును? కారణము లేక యే కార్యమును కలుగనేరదు గదా! ఏ విధమున చూచినను, దీనికి స్వప్రయోజనపరత్వముకన్న సరియైన కారణము గానరాకున్నది. కాని, శుద్ధమగు స్వప్రయోజనపరత్వము గుణమే కాని దోషము గాదు. అది లేనియెడల వ్యవహారమే జరగదు; అభివృద్ధి యసలే యుండదు. వ్యక్తుల బాగోగులే సంఘము బాగోగులు. పరోపకారిక మనునట్టియు పరోపకారికముగ నటింపఁబడునట్టియు స్వార్థపరత్వము మాత్రమే దోషదూషితము. గ్రంథమందు గర్హింపఁబడినది, ఈ స్వార్థపరత్వమే కాని, పూర్వోక్తమగు శుద్ధస్వార్థపరత్వము గాదు.

ఈ స్వప్రయోజనపరత్వ ప్రశంసనుండి చిట్టచివరకు 'జనుల తారతమ్యములను నిరూపించుట భావములను బట్టియా, కార్యములను బట్టియా?' అను ప్రశ్న బైలువెడలినది. స్వభావమును బట్టి కాని ఫలమును బట్టి కాని కార్యము నింద్యమైనను, భావసంకల్పములు మంచి వగు నేని వానిని బట్టి కర్త నిర్దోషిగనే పరిగణింపఁబడుచున్నాఁడు; అధమపక్ష మతని దోషము సహజతీవ్రతతో పాటింపఁబడుట లేదు. సర్వకాల సర్వదేశములందును ఇదియే ధర్మప్రమాణము. కాఁబట్టి, జనుల తారతమ్యముల నిరూపణమునకు భావమే ప్రధానముగ తేలుచున్నది. మఱి, స్వభావమును బట్టి కాని ఫలమును బట్టి కాని కార్యము మంచిదైనను, అంతవా[illegible]ముచే దుర్భావప్రేరితుఁ డగు కర్త యెట్లు యోగ్యుఁడు కాఁగలఁడు? అతఁ డొకవేళ మంచి కార్యమునకు మెప్పు వడసినను, దుర్భావములకు దూషింపఁబడక మానఁడు. దీనిని బట్టి భావకార్యములు రెండును ప్రధానములుగ తేలుచున్నవి. ఇఁక కార్యశూన్య సద్భావసమృద్ధి, నిరుపయోగమే యైనను, వ్యక్తియెడ నొకవిధమైన గుణమగునే కాని, కేవలము దోషము కానేరదు. భావశూన్య కార్యశూరులకును వి[illegible]వాండ్రకును అంతగా భేదము గన్పింపదు. ఈ విధముగా పరమార్థదృష్టితో ప్రస్తరించి చూచినయెడల, భావమప్రధాన మనుటకుఁ గాని కార్యమే ప్రధాన మనుటకుఁ గాని భావకార్యములకు సంబంధమే లే దనుటకుఁ గాని వీ లుండదని తోఁచుచున్నది. కాని, అన్యోన్యభావము తెలియంగ నక్కఱలేని పొత్తుకలయికల గుణవిశేషము, పాశ్చాత్యసంఘతత్త్వ పరిశీలకులకే కాని బోధపడక పోవచ్చును. ఇంతకును ఈ ప్రశ్న గ్రంథ

మున కప్రస్తుతము. కార్యముల యోగ్యతాయోగ్యతల నిరూపణమునందు, కర్తల తారతమ్యములు అధునాతనసనాతన కాలభేదములు మున్నగునవి పాటింపఁబడఁగూడ దనుటయే ఇందలి ప్రధానవాదము. కార్యముల మంచి చెడ్డలను ఆయా కార్యములను బట్టియు, అవశ్యమగు నేని, వాని ఫలములను బట్టియు నిరూపించుటయే పరమలౌకికధర్మముగ సూచింపఁబడినది. కార్యము మంచిదయ్యును భావము చెడ్డదిగా నుండవచ్చు ననుసంగతి కూడ గ్రంథమున కప్రస్తుతమే. ఏకారణముచేతనో కొందఱిచే మంచి వనిపించుకొనుచున్న యకార్యముల చెడ్డతనము తత్కారకము లగు చెడ్డభావముల నిరూపణమువలన నెక్కువ స్పష్టమగు ననుటయే గ్రంథాభిప్రాయము.

ఇట్టి యకృత్యములను సంఘసంస్కారము పేర వ్యాపింపఁజేయు నుద్యమమును గర్హించి, ఆర్థికసంస్కారమున కుపక్రమించి సంఘము నుద్ధరించుట యావశ్యకకర్తవ్య మని చివరకు హెచ్చరించితిని. ఉన్న తోఁకలు పట్టి కోయుటయు లేని తోఁకలను కట్టుటయు అవశ్యము లగు యథార్థ సంస్కారములుగ గ్రహింపఁబడిన నే కాని, పద్యార్థమును బట్టి సంఘనిర్మాణమునకును దారిద్ర్యాపనోదనమునకును సంబంధము లే దనుకొనుటకు వీలులేదు. సంఘాభ్యుదయమున కార్థికసంస్కారమే యత్యావశ్యక మని యిందు సమర్థింపఁబడియున్నది.

మన సంఘము నభ్యుదయస్థితికి తేవలె నని బ్రిటీషు ప్రభుత్వమువారు సర్వదా పాటుపడుచున్నా రనుటకు మన మీ ప్రభుత్వమున ననుభవించుచున్న ప్రతి నూతనసౌకర్యమును ప్రబలమగు ప్రత్యక్షనిదర్శనము. నా 'కవితోపాయన'మందు బ్రిటీషువారు మనకొనర్చిన మహోపకారములు కొన్ని యభివర్ణింపఁబడియున్నవి. మన కేవిధమైన మేలు కలిగినను, అది బ్రిటీషు పరిపాలకుల స్వతంత్రాలోచనవలననే కలిగిన దనుటకు సందియము లేదు. అట్లని బ్రిటీషుపరిపాలనమున లోపములే లే వనుటకు వీలు లేదు కాని, ప్రజలును ప్రభువులును పరస్పరభాషాపరిచయము లేనివా రగుటచే, రాజభాషాపరిచయము కారణముగా అధికారపదవులకు వచ్చి మధ్యవర్తిత్వము వహించెడి మన దేశీయులు కొందఱు సమయోచితఁ గల విశ్వాసమును తమకుఁ గల యధికారమును నిరోగకలుపకరమో దుర్వినియోగపఱచియో స్వప్రయోజనములను సాధించుకొనువా రగుదు రేని, బ్రిటీషుపరిపాలకుల లోప మేమున్నది? సంఘస్థుల ప్రవర్తనము బాగుపడిననే కాని, సంఘము బాగుపడఁజాలదు; ఎంత సమర్థులైనను ఎంత సదుద్దేశము గలవారైనను, పరులు

దానిని బాగుపఱుపఁజాలరు. కనుకనే, దేశీయుల ప్రవర్తనము సంస్కరింపఁబడవలెననెడి యుద్దేశముతో, అయోగ్యులు తమకు లభించిన యధికారమును దుర్వినియోగపఱచు విధానము లిందు కొంతవఱకు ప్రస్తావింపఁబడినవి; అంతేకాని, బ్రిటీషు సామ్రాజ్య ప్రసక్తి యెంతమాత్రమును లేదు.

దివాన్ బహదూర్ కంచి కృష్ణస్వామిరావు, సి. ఐ. ఇ., గారీ గ్రంథమును చదివి తమ యామోదము ననుగ్రహపూర్వకముగ వ్యక్తీకరించి యున్నారు. వారి కెంతయు కృతజ్ఞుఁడను. గ్రంథోద్దేశము సుస్పష్ట మగుటకై వారి యభిప్రాయముయొక్క యాంధ్రీ కరణ మీ క్రింద చేర్పఁబడినది.

"హిందూదేశీయుల సంస్కరణ సంరంభములను పరిహసించు మీ 'అపూర్వ సంఘసంస్కరణ' మనెడి యాంధ్ర కావ్యమును నేను శ్రద్ధతోను సంతోషపూర్వకముగాను చదివితిని. పద్యములు సులభములై మనోజ్ఞముగా నున్నవి. ఆత్మార్థపరిత్యాగ మక్కఱలేని శుష్కోపదేశంబునకును, కేవలము స్వప్రయోజనపరత్వముచే చేయు జనతానియోగనిర్వహణాడంబరంబునకును మీరు స్పష్టముగా ప్రతికూలురై యున్నారు. తప్పక తొలఁగింపఁదగిన లోపంబులను జనులు శ్రద్ధాళువులై గ్రహించునట్లు సమర్థించుటయే మీ ముఖ్యోద్దేశము మీ గ్రంథము వాస్తవమైన పురోవృద్ధికి కొంతవఱకుపకరింపవచ్చునని నేను దృఢముగా విశ్వసించెదను. దేశాభిమాన పురస్సరమైన యీ యుద్యమంబున మీకు జయము సిద్ధించును గాక !"


కీర్తిశేషు లయిన శ్రీ వేంకటగిరి సంస్థానాధిపతులు మహారాజా సర్ వెలుగోటి రాజగోపాలకృష్ణయాచేంద్ర బహదూరు, జి. సి. ఎస్. ఐ., గారు ఈ కూర్పు ముద్రణము నిమిత్తము సానుక్రోశపూర్వకముగ ధనసాహాయ్యముగావించిరి ; వారి కెంతయు కృతజ్ఞుఁడను.

గ్రంథకర్త—30-8-1916.

## మూఁడవ కూర్పు

ఇందు గ్రంథాలయసర్వస్వవిమర్శనము కూడ కృతజ్ఞతాపూర్వకముగా చేర్పఁబడినది. పత్రికాధిపతులకును విమర్శకులు మల్యాల సాంబశివరావు, బి. ఏ., గారికిని వందనములు. పాత్రశీలసంపోషణార్థకవాక్యములు కేవలమానవస్వభావఖండనముగ, అనఁగా కవ్యాశయసూచకములుఁగ పరిగణింపఁబడుట యుసమంజసము. కాదేని, 'అయాగో'ను చిత్రించిన షేక్స్పియరునే మహాదరో స్ఫురింపకున్నది.

గ్రంథకర్త—10-7-1918


వంచక మహాసభ

శ్రీరస్తు.

# అపూర్వసంఘసంస్కరణము

## అవతారిక

యోగ్యులకు శిక్ష, మఱి యయోగ్యులకు రక్ష;
ఏమి యీ వైపరీత్యము! సృష్టికర్త
కలఁడొ? ఉన్నచో, వానికిఁ గలదె బుద్ధి?—
అని వితర్కింతు లోకంబు నరయుకొలఁది. 1

* * * *

తే. అకట! ప్రతికార్యమును మంచి కనియె జరపు
సర్వసముఁ డగు దేవునిఁ జనునె దూఱ?
మానవజ్ఞానదుర్గ్రాహ్యమైన వాని
చిద్విలాసంబు వర్ణింపఁ జెల్లుఁగాక. 2

* * * *

క. తాత్కాలికసుస్థితి
నుత్కంఠమెయిన్ వచింతు నొకజాడగ; నే
తత్కావ్యముఁ గనుఁగొని వి
ద్వత్కవులు గ్రహింత్రుగాక పరమార్థంబున్! 3
ఆ. దీనికతన నెవ్వఁడేని యాత్మప్రవ
ర్తనము సంస్కరించుకొనినఁ జాలు;
అదియె నా శ్రమమున కక్షరలక్షలు
గాఁ దలంచి ముదము గాంచువాఁడ. 4

శ్రీరస్తు.

# అంకితము

త్వరచి దీనిఁ జదివి తమ గుట్టు బైలయ్యె
నని తలంచువారె యధికు లెందు;
వారి కెల్ల దీని భయభక్తియుక్తి నం
కిత మొనర్తు లోకహితము గాఁగ.

గ్రంథకర్త

శ్రీరస్తు.

# అపూర్వసంఘసంస్కరణము

## ఆశ్వాసము

ప్రియయు నే దెప్ప నెట్లు సంప్రాప్త మగునో.
కానరా దల్ల విధియంతవానికైన;
కానియెడల, విహారార్థ మేను వెడలి
బోనులోఁ జిక్కి దురవస్థ పొందనేల ? 6

తే. అప్పుడే తోఁక పోయిన నంద మెల్లఁ
బోవు నని యూరకున్నఁ, గోల్పోయి యుసుఱు,
కాలమందిరమునఁ బ్రేతకాఁప నగుచు
నేమి సేయుచునుందునో యివు డెఱుంగ. 7

ఆ. ఏమి యైన నేమి ? యెట్టకేలకు మృత్యు
ముఖమునుండి ప్రాణములను గాచు
కొని మదీయనిలయమునకు వచ్చితి ; బుద్ధి
బలముకన్న మిన్న గలదె యెందు ? 8

తే. ప్రాణములమీఁది తీపి యపార మగుట,
బ్రతికి వచ్చితి నని యిట్లు పట్టలేక
మురియుటయె కాని, ముద్దులు మూటగట్టు
తోఁక తెగిపోయె, నేమియుఁ దోఁచ దకట ! 9

తే. ఈదృశాంగవైకల్య మీఁడింపఁబడిన,
సాటినల్వురిలో సిగ్గుఁ బాటు కాదె ?

ఏమి సేయుదు? నా కింక నెవరు దిక్కు?
కాలు జాఱిన నగువారు గారె యొరులు? 10

తే. పూవు లమ్మిన యూరనె పుల్ల లమ్మి
బ్రతుకఁ జాలను జీవచ్ఛవంబు పగిది;
కష్టమో నిష్ఠురమొ, స్థలభ్రష్టుఁ డగుటొ
ప్రాణములు త్యజించుటయొ కర్తవ్యమిపుడు. 11

ఆ. ఇంత బ్రతుకు బ్రతికి యింటివెనుకను జచ్చె
నన్న మాడ్కి నిట్టి చిన్నఁదనము
గాంచి బ్రతికియున్కకంటె, ప్రాణత్యాగ
మునను పరువు నిల్పుకొనుటె మేలు. 12

తే. అయినఁ గానిమ్ము, విడనోపఁ బ్రాణములను;
కష్టమొ సుఖంబొ యెఱగము? సౌఖ్యంబు దేహాన్య
మరసి యిదమిత్థ మనుటకు; సృష్టిదాని
కై యిహంబును విడనేటికి? కంతె గాక, 13

తే. పూర్వకృతదుష్కృతో ఫలంబు పొందవలయు
నిప్పుడైనను మరియొకయప్పుడైన;
కానఁ దగ దాత్మహత్య, యేకరణినైన
ననుభవించెద వాలిఁడితనము నిపుడె. 14

క. కలుగునెడ దైవికంబుగ
సిలుఁగులు, సైరించి గుట్టుచెడక స్వశక్తిన్
వెలయుట ఘనకార్యము; ప్రా
జ్ఞుల కది కర్తవ్యమును యశోదాయకమున్. 15

ఆ. లోఁక కలిగియున్కి దోష్టమతమె; దాని
ననుసరింప శ్రేయ మగు నిజంబె,

అయిన, దానఁ గలుగ దావంతయుఁ బ్రసిద్ధి;
క్రొత్త వింత, ప్రాఁత రోఁత కాదె? 16

క. పటువిచ్ఛేదనముననో,
ఘటభేదనముననొ, అదియుఁ గాకున్న ఖరో
త్కటనాదముననొ, పూరుషుఁ
డెటులైనఁ బ్రసిద్ధి నొంద నెంచఁగవలయున్. 17

క. తమ యెఱుఁగని నానావిష
యములం దున్నతపదంబు లాసించి యన
ర్థము లెన్నియొ సేయుచు పె
ద్దమనుష్యుల మనెడివారు ధరణిని లేరే? 18

తే. అంతయు నమర్ప, నందులో నత్తగారు
వ్రేలు పెట్టిన దనుమాట వింత కాదు;
కార్యకర్తల పేరడుగంటఁ ద్రొక్కి
వారి కీర్తి నపహరించువారు లేరె? 19

క. తనపేరు లోకచరితం
బున శాశ్వతపదవి సులభముగఁ గాంచుటకై
మును గ్రీకొక్కఁడు దేవళ
మును తగులంబెట్టఁడే సముద్ధతభంగిన్? 20

క. నా చరితఁ గప్పిపుచ్చి మ
తాచార్యపదంబుఁ గాంచి వ్యాసంబులఁ బ్రే
రేఁచెద వాలిఁడితనము న
దాచార మటంచు; దాన ఖ్యాతి వహింతున్. 21

క. ఎది యెట్టిదైన, నలువురు
నదె మంచి దటంచు దాని నవలంబింపన్,

మొదటి కోటింతలు దోఁచునే?
పదుగురితోఁ ద్రాగుగంజి పాయసమనరే? 22

తే. మాంధ్యమును మూర్ఖతయును దుర్మంత్రితంబును
తగవుగ సత్పాత్రదాతలై ధనికులుండ,
కూటికి బుభుక్షితు లమ్మమ్మ కోనుచునుండ,
నాకు సాహాయ్యసంపద లేకయున్నె? 23

ఆ. కులము చెడుఁగాని కూడు లేదన్నంత
కులము చెడెడి బుధులు కోటు లుండ,
తోఁక గోసికొన్న దొరకును పదవులు
బిరుదు లన్న జనులు విడరదెట్లు? 24

క. వెలివడినవార లవివే
కులు స్వాత్మప్రియులు దుష్టులు విషయలోలుల్
చలచిత్తులు మదమత్తులు
తొలుకొని చేయిచ్చి నాకుఁ దోడ్పడు వారల్. 25

తే. నా ప్రయత్నంబుచేత జనంబు తప్పఁ
దారులం ద్రొక్కనేడ, వారు తమ మరంగ
ములకు వచ్చుట కరతలామలక మనుచు,
కితవసంస్కర్త్రతతి నాకు హిత మొసర్చు. 26

తే. ఎందు గుటిగింజ తిన వల్పు నెఱుఁగనట్లు
స్వమతహితవృత్తి వృత్తిగఁ బరమతముల
దూఱువారెల్ల నిదె ముఖ్యకారణముగ
నాకు సాయం బొనర్తు రనారతంబు. 27

ఆ. అంతె కాక, భాష యఖిలార్థసిద్ధిక
మూలకారణము; సృగాలభాష

పైఁ బరామరికకుఁ బతి నైతి; నటు గాన
వేదవాక్య మిపుడు నాదు మాట. 28

తే. మాతృభాష మాటాడుట మాన హాని
గాఁ దలంచెడి నా కది రాదు కాని,
జంబు కేతరవంచకాజ్ఞానమంత
యస్మదజ్ఞత సులభసాధ్యమె నెలార్య ? 29

తే. అజ్ఞుఁడనె, నైన నధికారి నని బుధాళి
పడసి ముద్రింతు నా యభిప్రాయములను ;
వానిఁ గనుఁగొని నే నతి ప్రాజ్ఞుఁడ నని
విబుధమాన్యుఁడ నని మృగవిభుఁడు తలఁచు. 30

తే. ప్రాజ్ఞులును స్వతంత్రులుఁ బైకి వచ్చునెడల
అజ్ఞ లగు తమ పదవికి హాని యనుచు,
జంబు కేతరవంచకస్వాము లెల్ల
నన్ను నావంటి వంచకాళిన్ నుతింత్రు. 31

తే. మృగవిభు ననుగ్రహము వారియెడలఁ గలదు,
వారల యనుగ్రహంబు నాపైని గలదు,
జంబుకములుఁ దద్భాషయుఁ జచ్చుగాక,
నాదు పదవి కెన్నఁడు హాని రాదు నిజము. 32

ఆ. భాషకన్న నెందు వేషంబె ముఖ్యంబు ;
వేషభాష లనుట వెఱ్ఱిమాటె ?
లేనిపోని వేష మూనుటలో నన్ను
మించువారు గలరె యెంచి చూడ ? 33

తే. పత్రికాధిపు లెందఱో బంట్లు నాకు,
పొగడుదురు వారు బట్టులపగిది నన్ను ;

పరులు నా గుట్టు వెలిసేసి వ్రాయునెడల,
తీసి ప్రకటింప కది నాకుఁ దెలుపుచుంద్రు. 34

తే. వారిలోఁ గూడఁ బరమార్థపరులు గలరు;
లోకహితవృత్తి వారలు లోఁగకుంద్రు;
ఐన, నందిన సిగ, మరి యందకున్నఁ
గాళ్లుఁ, బట్టుకొనెడి విద్య కరగతమెగ౹? 35

తే. నావలెనె నావలనఁ బైకి రావలె నని
యెంచువా రెల్ల నన్ను నమ్మించి కరము
మెచ్చుకొనియెద, రది వట్టి యిచ్చకంబె,
కాని, యా రహస్య మెఱుంగఁగలదె జగము? 36

తే. మామకానుగ్రహైకసంపాదనార్థ
మెందఱో వాఁకిటను వేచియుందు రెపుడు ;
నన్ను సభలలో స్తుతియించుచున్న యెడల,
కార్యసాఫల్యము వారు గాంచఁగలరె ? 37

తే. మనుపజీవికృత్యపహృతి మరిగినాఁడ ;
రాజభాషను బీరకల్ వ్రాసినాఁడ ;
పండితుం డన్న నే ద్విపాత్పశు వటంచు
మృగపతికిఁ జెప్పినాఁడ , నిఁ కేమి కొఱఁత ? 38

క. సాహసము ధైర్యగుణ ము
త్సాహము తత్పరత నిర్విచారము బహుళ
న్నాహము గాంభీర్యము నివె
యూహింపఁగఁ గార్యసాధనోపాయంబుల్. 39

తే. కార్యయోగ్యతాయోగ్యతల్ గాంచ రెరుదు;
లోకులు గతానుగతికులు ప్రకటముగ ;

పారమార్థికు లంతగా లేరు; గాన
వాది బలవంతుఁడేని సర్వము జయించు. 40

తే. అల్పుఁ డొనరింప నది చౌర్య మనఁగఁబరఁగు,
అధికుఁ డొనరింప నదె శౌర్యమై రహించు;
కర్త్రవస్థానుసరణి లక్ష్యములె కాని,
మంచిచెడ్డలు గలవె ప్రపంచమందు? 41

క. అల్పతయు నధికతయు స్థితి
కల్పితములె కాని కార్యకారణగుణముల్
దెల్పునవి గావు సాగర
జల్పితములఁ దత్త్వశాస్త్రసరణిం గనినన్. 42

తే. ఆర్జితమొ గృహీతమొ మఱి యపహృతంబొ,
స్థితి యవశ్యము లౌకికోన్నతికి నెందు;
అట్టి స్థితి లేనివారు దాస్యమున మ్రగ్గి
నీచులై యజ్ఞతను మరణించు టొప్పు. 43

తే. స్థితివిహీనులు తమ కొరుల్ సేయునట్టి
ఘోరదోషంబులు సహించి కుందు టొప్పు;
ప్రతిఘటింపఁబూనినయెడ, ప్రథితధర్మ
పథమునం గూడ బాధింపఁబడుట యొప్పు. 44

ఆ. స్వత్వముఖ్యధర్మసంస్థాపనమునందు
సాక్ష్య మనున దెంత సాధ్య మైన,
కాలదోషమో మఱే లోపలేశమో
సిద్ధధర్మ మెల్లఁ జెఱచు టొప్పు. 45

తే. వాదసంబంధ దూరమా వాది దోష
మవని వాదంబు బాధింప దండ్రె కాని,

న్యాయవాదుల వగు నకృత్యములు గూడ
వాదమును ధర్మమును బాధపఱచు టొప్పు. 46

తే. విద్యయు మతంబు ధర్మంబు వృత్తిమాత్ర
మహితకారణంబు లయి యమ్ముఁబడు టొప్పు,
ధర్మశాస్త్రంబు నీత్యపేతమును మఱియు
మూలధర్మైకబాధకంబు నగు టొప్పు. 47

తే. ప్రకృతిశాస్త్రవిజ్ఞానంబు ప్రాణిహింస
కనవరతసాధనం బయి యలరు టొప్పు;
* వ్యసనములు సైత మాయదాయకములేని,
దోషరహితంబులై భువి దోఁచు టొప్పు. 48

తే. పలుకుబడి గలవారి పాపంబు లెల్ల
పరమధర్మంబులై యిట్లు పరిణమించు;
ఈదృశపరిస్థితులయం దిఁ కేల నాదు
వాలకిచ్ఛేదనమతంబు వాసి గనదు? 49

తే. నాగరకము నాగరక మనంగ నేమొ
యని భ్రమించెదరే కాని యరయ రెవరు;
లేని యోగ్యత ప్రకటింపఁబూను టొండె
నాగరకలక్షణాగ్రగణ్యము తలంప. 50

తే. తిట్టిపట్టులు లేకుండఁ దిట్టవలయు;
పొగడుకొనవల్లె తన్నుఁ దాఁ బొగడవలయు;
స్వార్థపరతనైఁ జేయు కార్యముల నెల్ల
పరహితార్థంబు లంచును బలుకవలయు. 51

---

* సప్తవ్యసనములు

తే. ఎఱిఁగి లోలోన చేయు దుష్కృతుల నెల్ల
తొడరి పల్వురు వినఁ బైకి దూఱవలయు;
బాహాటముగ నొనర్చు పాపముల నెల్ల
తివిరి సత్కార్యములుగ వాదింపవలయు. 52

క. మతమిష నొరులకు సత్త్వము
హిత మని వారిం దమఃప్రవృత్తుల దాస్య
వ్రతుల నొనర్చుచుఁ, దా మ
ప్రతిహతరాజసము పూని వర్ధిలవలయున్. 53

తే. పరుల విత్త మపహరించి పరుల కాయ
కష్టము బలాత్కరించి యఖండపదవి
గాంచి, పిమ్మట వారి దూషించి నొంచి
తుద కధోగతిపా ల్సేసి త్రుళ్లవలయు. 54

క. అన్యాయాపహరణమున
కన్యాయము లెల్ల నెఱపి, యాజ్ఞేతరతా
ధన్యతకుఁ గపటధర్మో
పన్యాసము లొసఁగవలయుఁ బరులు భ్రమింపన్. 55

తే. భూతదయ శీలము సువృత్తి పుస్తకోక్తు
లగుట, ససుమానవసురక్షణార్థ మెల్ల
రాయుధైకశరణ్యులై యడలవలయు;
పశుబలంబె బలంబుగఁ బరఁగవలయు. 56

తే. ఏవగించి దాస్యమును దూషింపవలయు,
చెలఁగి స్వాతంత్ర్యగుణము భూషింపవలయు;
తరుణ మారసి స్వాతంత్ర్యదాసు లగుచు
పరుల స్వాతంత్ర్య మాటంకపఱుపవలయు. 57

తే. అరయ నిది పాపమార్గంబ యగును గాక,
పాప మంచును సిద్ధలాభము త్యజించి
నమ్మరాని పునర్జననంబు మఱియు
నరకలోకంబు దలపోసి నవయనేల ? 58

తే. అంద ఱేఁగు నరకమె స్వర్గాధికంబు,
అన్యు లరుగని దివి నరకాధమంబు ?
ఊరివా రొకదారిఁ బో, నులిపికట్టె
యొకటి యొకదారి నేఁగుట యుచిత మగునె ? 59

తే. ఆత్మగౌరవ మొకటి నిరాకరింప,
ఖ్యాతికై చేయరాని కార్యంబు లేదు ;
ఆత్మగౌరవత్యాగంబునంతకన్న
అధికమైన స్వార్థత్యాగ మవనిఁ గలదె ? 60

తే. ఒక్క విషయంబునఁ బ్రసిద్ధి కెక్కునెడల,
అన్నిట సమర్థుఁ డాతండె యండ్రు జనులు ;
వాలవిచ్ఛేదనమతంబు వ్యాప్తిగనిన,
మించి సర్వజ్ఞవిఖ్యాతి గాంచవచ్చు. 61

క. కానన్ విడువక సాధ్యం
బైనంతవఱకును నేఁ బ్రయత్నించెద; నా
పై నే మగునో చూచెద ;
కాని మ్మొకఁడైన నన్ను ఘనుఁ డనకున్నె ? 62

తే. గంధకాంతిమృదుత్వముల్ గలుగు సహజ
పుష్పముల నొల్ల కల గుడ్డపూలు దాల్తురు,
కృత్రిమగుణంబునన కాని తృప్తిగనరు ;
నా మతము గైకొనరె నవనాగరకులు ? 63

తే. వ్రతపరాయణత్వంబు దుర్ఘటము గాన,
నాగరకులకు సంస్కరణంబె ప్రియము;
ధనపదంబులఁ బా లిచ్చి తనువునెడల,
తోడిదొంగలవలె వారు తోడుపడరె? 64

క. కొండొక మర్మము గల, దది
యొండె సమర్థంబు నా సముద్యమమునకున్
మెం డుపకరింప ; నీఁక వే
ఱొండు తలం పేల? యెదిరి నోర్చెదఁ దృటిలోన్. 65

ఆ. తనదుబాస నేర్చుటను, నాకు మృగరాజు
బ్రమసి వంచకాధిపత్య మొసఁగె;
ఒరులు స న్నెదుర్పనోప రా యధికార
భయమువలన, దాన జయము నిజము. 66

తే. కనులు వీనులు నధికారిజనులె యనుచు,
మృగవిభుం డోరు దరికి రానీఁడు కనఁడు
వినఁడు నమ్మఁడు; గాన సిగ్గును ఘూర్తి
వదలునెడ, మా యొసర్ప లేనిదియుఁ గలదె? 67

తే. ప్రాజ్ఞులను స్వతంత్రులను నిరాకరించి
పనికిమాలినవారికిఁ బదవు లొసఁగి,
త్రికరణపరస్పరవిరుద్ధవృత్తిఁ బూని,
కార్యసిద్ధి గాంచెద నధికారకలన. 68

ఆ అతిశయించి యిట్టు లాడంబరము సేయ,
మృగవిభుండు నన్ను మెచ్చుకొనును;
మెచ్చి హెచ్చుపదవు లిచ్చును; బిరుదంబు
లిచ్చు; నింతకన్న నేమి వలయు?— 69

## ఉ ప న్యా స ము

ఆ. అని యెడంద నెంచి తన బంధువుల నెల్ల
నొక్కచోటఁ జేర్చి యోలగముగ,
పీతవాల మైన ఫేరవ మొక్కఁడు
వానియెదుట ని ట్లుపన్యసించె : 70

తే. "జంబుకీజంబుకములార ! సభ్యులార !
వినుఁడు సావధానముగ నా విన్నపంబు ;
ప్రస్తుతాచారములయందు బాధకములు
గానిపించుచున్నవి యసంఖ్యాకములుగ. 71

ఆ. ప్రకృతకాలదేశపాత్రానుసారంబు
గను మతంబు మార్చుకొని సుఖింప
వలయుఁ గాని, మనము ప్రాచీనమత మని
చూచుచున్ దవాగ్నిఁ జొత్తుమటరె? 72

క. ఒక్క నిదర్శనమును గనుఁ
డక్కట! మన జల్లితోఁక యటనిటఁ బొదలన్
చిక్కువడినపుడు తొడరెడి
చిక్కుల నిన్నన్ని యని వచింపందరమే? 73

ఆ. చిక్కు లనుట యొక్క ప్రక్కను బెట్టుఁడు,
భార మొకటె కాక ఫలము గలదె?
తోఁక లేకయున్న దోష మే మున్నది?
వింతసోయగంబు వెలయుఁ గాని. 74

తే. పనికిమాలిన దానిపెంపునకుఁ గలుగు
రక్తమాంసవ్యయంబు వ్యర్థంబు గాదె?

అదియు వినియోగపడిన శేషాంగములకె,
ఎంత బలియుదుమో మీరె యెంచికొనుఁడు. 75

క. అది లేని సుఖం బిది యని
పదింబదిగఁ జెప్పనేల? భావింపఁగ న
య్యది యనుభవైకవేద్యము;
విదితంబగు నాదు ప్రకృతివేషముఁ గన్నన్. 76

తే. అన్ని విధముల మనకన్న నధికులైన
మనుజులమతంబు మనకు సమ్మతము కాదె?
ఏడ నుండిన, గుణము గ్రహింపవలయు;
ఆ గుణగ్రాహితనె వార లధికులైరి. 77

తే. ప్రకృతిధర్మంబునకును సృష్టికి విరుద్ధ
మైన వావియు వరుసయు మానినారు;
పెండ్లిఁ దాత్కాలికేచ్ఛకవిధిగ మార్చి,
కులటతనము నైధవ్యంబుఁ దొలఁచినారు. 78

తే. మనుజు లీరీతి మృగముల మంచిగుణము
లెల్ల గ్రహించి సంఘసంస్కృతు లొనర్చి
పేరుపెంపులు గాంచి జీవించుచుండ,
మనము వారి గుణంబులు గొనుట తగదె? 79

తే. ఎవ్వ రని మీర లాత్మ నూహించినారొ?
నరు లనఁగ కేవలంబు నిగ్గరులు సుమ్ము;
వారివైభవ మెల్ల నవ్వారిగాఁగ
వేఁటరులు చెప్పుకొనుచుండ విన్నవాఁడ. 80

తే. బంగాళా, కారు, క్లబ్బును, బ్యాంకి చెక్కు
బుక్కు, సైనుబోర్డును, టెలిఫోను, ఫ్యాను—

మఱచితిని—హానరరి పోస్ట్లు, మరి బిరుదులు:
లేరు గౌరవాస్పదు లెందు వారికన్న. 81

తే. వారి విద్యాధికత వినీతిరవలయు;
ఎందు యమ్మేలు బీయేలు నేమి చెప్ప?
ముచ్చటించిన, నో రూరఁగొచ్చె నాకు;
లేరు గౌరవాస్పదు లెందు వారికన్న. 82

తే. అట్టి గౌరవస్థితిమీఁద నాసయున్న,
మనముఁ దోల్తఁ దోఁకలు గోసికొనఁగవలయు;
వానరంబులయట్లు పూర్వంబు నరులు
వాలయుతు లఁట; యియ్యది వారి * మతము. 83

తే. ఇపుడు తోఁకలు లేక వా రెసఁగుచున్కి
మన మెఱుంగమె? ము న్నొకమాఱు వారు
కోసికొనకున్న, నవి మచ్చుమాసి యెట్లు
మాయమయ్యెను కాలక్రమమున? చెపుఁడు. 84

తే. వారు తోఁకలు గోసికొన్నార లనుట
కింకొక నిదర్శనము గనుఁ; డింత యేల?
'తోఁక గోసె సున్నము వెట్టుదు' రనుమాట
వారిభాషను జాతీయవాక్య మయ్యె. 85

తే. కాననే, వారు నమ్మి స్వాధీనమైన
జీవులకు నెల్ల నీపని సేయుచుంద్రు;
చూడరే మీరు పెంపుడు శునకములకు
తోఁక లఱతెగియున్కి యెందును ధరిత్రి? 86

---

* డార్వినియన్సిద్ధాంతప్రకారము

క. రొట్టెలు సంజుళ్లను మెడ
పట్టెలు గొల్సులును మేలి పఱుపులు సబ్బుల్
కట్టెదుటఁ గట్టినటు గను
పట్టెడు శ్వానముల వైభవమ్ముఁ దలంపన్ 87

క. ఆ కుక్కలకీ విభవము
చేకురు టొక గొప్ప కాదు; చిటెలింగాది
ప్రాకట బిరుదాంకంబులు
తోఁకలు గోయించుకొనక దొరకంగలవే? 88

తే. మనకు సన్నిహితజ్ఞాతు లనఁజెలంగు
కుక్క లెల్ల నీగతి వన్నె కెక్కియుండ,
మనము పండ్లిగిలించి వానిని గసంగ
వలసెఁగా! సిగ్గు లేని జీవన మిదేల? 89

క. ఒకతఱిఁ గల ధర్మము మఱి
యొకతఱి ధర్మంబు గామి నుద్ఘోషింపన్
సకలపురాణంబులు, మన
మకటా! వెనుదీయనేటి కాపద లునుపన్? 90

ఆ. ఆ పురాణగాథ లటు లుండనిచ్చి, యీ
యంతరాత్మ నడుగుఁ, డంతకన్న
సముచితప్రమాణసరణి లే; దటుగాన
దాని నిర్ణయంబె ధర్మ మెందు. 91

ఆ. లోకు లెంచి చూడఁ గాకు, లందును సమ
కాలికుల మతంబు మేలు గాదు;
సంగతములు గాని సంబంధములఁబట్టి
కాని, వారు గుణము గాంచలేరు. 92

తే. ఈ విషయమున నా పరీక్షింపనట్టి
గ్రంథమును లేదు. పండితాగ్రణియు లేఁడు;
ఎంతొ యూహించి చేసితి; నంతె కాని
వెఱ్ఱినే యూరకయె శ్లోకఁ విఱుచుకొనఁగ? 93

తే. స్వార్థపరతను విడనాడి, యహరహంబుఁ
బ్రజల క్షేమంబునకె పాటుపడఁగవలయు;
వ్రాఁతలను కూఁతలను గాదు, చేఁతలందుఁ
జూపవలయును మన మనశ్శుద్ధి నెపుడు." 94

* * * *

తే. అంచు మరియేమొ చెప్ప నుంకించి, మరల
మదిని శంకించి, యొక్కింత మ్రానువడియు
తుదకు నాత్మీయమైన యాందోళనంబుఁ
ద్రోసి యిటు వల్కె మన యుపన్యాసకుండు; 95

* * * *

తే. "విఘ్నములు మెండు మంచి గావించునెడలఁ;
క్రొత్తమత మన్ననే, ప్రాతికూల్య మొదవు,
కానఁ, దదార్త్వ్యతికొఱకు సంఘంబు వలయు,
కలియుగంబున సాంఘికబలమె బలము. 96

తే. లౌకికజ్ఞానహీనులై లావు దక్కి
యున్న పండితజనుల కుయుక్తి మనము
గైకొనఁగరాదు, చెడిపోవుఁ గార్య మెల్ల;
వారలను త్రోసిరా జనవలయు ముందె. 97

తే. సంఘనిర్మాణ మీ రీతి సాగునేని,
అందు నగ్రాసనాధిపత్యంబు నా క్రొ

సంగెదరయేని, మృగనాథు సాయ మబ్బు;
అపుడు మన పెట్టినదె భిక్ష యనఁగవచ్చు. 98

క. ధారుణిజననానాసుఖ
కారణ మగు నీ యపూర్వకార్యంబున క
వ్వారిగ యావచ్ఛక్తియు
ధారాదత్తం బొనర్తుఁ దత్పరమతినై. 99

తే. సంఘసంస్థాపనము వెన్క జరగుఁగాక,
అంతకంటె ముఖ్యమగు కార్యంబు గలదు;
తెలఁగి యేమేమి యూరక చెప్పకంటె,
చేసి చూపినఁ బ్రజకు విశ్వాస మొదవు. 100

తే. కనుక, నా కీఅతాఅలుగను వచింప
కందఱును దోఁకలను గోసికొందు రేని,
అఖిలమృగసార్థమునఁ గీర్తి యగును మనకు;
పలుకఁ జెప్పెడె మీ యభిప్రాయ" మనును. 101

సభికాభివర్ణనము

తే. ముఖ్యసభ్యులు కొంద ఱద్భుతము నొంది,
'ఐన, నెవ రేమి చెప్పిన నాలకించి
యుచితపడకిక విమర్శింపనగు' నటంచు
నొండొరులమోముఁ జూచుచునుండుటయును, 102

తే. 'ఏమియుఁనిన నెవ్వరి మన నేమి నొచ్చు
నో?', యని తలంచి యొరుల యనుగ్రహంబె
తమ మహోన్నతస్థితికి మూలముగ మనెడి
భీరు, లపుడు మౌనమున గంభీరులైరి. 103

తే. పెద్ద లనఁబడువారలయొద్ద జేరి
బుజము రాపాడఁ గూర్చుండి, నిజభవంబు
సార్థ మని యెంచి పారవశ్యంబు నొంది
రనఁగ, నిద్రించినట్టివా రట్టె లేచి. 104

తే. భాషయును విషయమును స్వప్నమునఁ గూడ
తమ యెఱుంగని వైన, లోపమును గప్పి
పుచ్చుకొన నెంచి, పిచ్చినవ్వులు చెలంగ
చప్పటలు గొట్టి, రెల్ల రాశ్చర్యపడఁగ. 105

తే. అద్భుతము లా ప్రచారంబు, లా గుసగుస,
లా ముఖవికారములు: మరియేమి చెపుదు!
రేఁగుచెట్టు క్రిందను జేరి భాగవతము
చూచి మురిసిన యంధుని సొబగు దోఁచె. 106

తే. వాగ్ము లనిపించుకొనుటకు వాటమైన
సమయ మని లేచి, కొందఱు సభ్యు లపుడు
'నేను జెప్ప, నాతఁడు చెప్ప, నీవు చెప్ప,
చెప్ప చెప్పని కుర్చీలఁ జేరఁబడిరి. 107

తే. క్రొత్తగా బడి వదలిన కొంద ఱపుడు,
తా మొకింతయు నెఱుఁగని తమ మతంబు
కొంతవడి దూఱి, తమ యియ్యకోలు దెలిపి,
వేయినోళ్లను బొగడి రా వింతగురుని. 108

క. 'అగు నగు' ననువారును, 'లె
స్సగఁ జెప్పె' నటంచుఁ బరవశం బగువారున్,
'జగ ముద్ధరింప నీగతి
భగవంతుఁడె వచ్చె' ననెడివారయి; రంతన్, 109

తే. తన కృషి ఫలించె ననుచుఁ జిత్తమునఁ బొంగి
క్రిందు మీఁదును దెలియ, కంగీకరించి
నట్టివారల మన యుపన్యాసకుండు
లెక్క-పెట్టుచుఁ దా నట్టె లేచుటయును, 110

ఆ. అందు వృద్ధజంబుకాగ్రణి యొక్కఁడు
సాహసించి లేచి సభను జూచి
విషమపుచ్ఛదళన విషయికోపన్యాస
వైఖరిని గ్రహించి పరిహసించి: 111

## ఖండనము

ఆ. "ఎవరు వ్రాసి యిచ్చి రీ యుపన్యాసంబు?
నీ వొనర్చు తప్పు లిందు లేవు;
ఎంత కష్టపడి పఠించితి? మాటాడి
నట్టు లొప్పగించి తార్క్య లలర. 112

తే. మా విషయమై విశేషశ్రమంబు నొంది
నాఁడ, వింక విశ్రమింపుము, నాఁడు చావు
తప్పుటకుఁ దోఁక ద్రెంచుకొన్నప్పుడైన
ఇంత శ్రమపడియుంటె? యహీనచరిత! 113

క. మును వ్యాకృతి సేసిన పా
ణిని తోఁకయుఁ గోసెదేని, నిను నిక్కముగన్
జనదే విశ్వామిత్రుం
డన విశ్వాపూర్వమిత్రుఁ డగుట నతంబున్. 114

తే. అరయలేక భ్రమించెద; వంతెకాని,
అజుని మించిన ధీమంతుఁ డగుదు వీవు?

మొండెమును దీసివేయ, నఖండ మగుచు
ఇంతకును మించకున్న నీ యుద్ధబుద్ధి? 115

తే. తాఁజెడిన కోఁతి వనము నంతయును జెఱుచు
పగిది, నీ చెడుట యె కాక, పాపభీతి
లేక చెఱుపఁజూచెద వేల లోక మెల్ల?
చేటునుండియు మే లొందఁ బాటుపడదె? 116

తే. మానహీనుఁడవఁటె నీవు? కానినాఁడు,
తోఁక తెగఁగోసికొ మ్మనఁ దొడఁగి తెట్లు?
వాల మదె లేనియెడలఁ, జతుష్పాత్తులకును
మానరక్షణోపాయంబు మహిని గలదె? 117

తే. తమ యకృత్యముల్ విధివిహితములు గాఁగ
ఇంతులకు నెల్ల స్వాతంత్ర్య మిత్తు మనుచు,
పెండ్లిఁ దాత్కాలికైచ్ఛికవిధిగ మార్చు
నరులఁ గొనియాడు నీకు మానం బెట్టుండు? 118

తే. ధూర్తులును స్వార్థపరతైకమూర్తు లరయ,
ఎన్నఁడును మానవుల విశ్వసింపరాదు,
అన్నిటను వారు లోకమం దధమగుణులు;
మనకు వారి మతంబు ప్రమాణ మగునె? 119

తే. వర్ణభేదంబున సజాతివైర మూని,
సర్వదా పరస్పరవినాశనము గోరి,
కారణంబులు వెదకెడి క్రూరమతులు;
వార లెంతయు నధములు గారె మనకు? 120

తే. తల్లిబిడ్డల సందునఁ దగవు వెట్టి
ఘోరమగు జీవబలిఁ గోరు భూరిదాస్య

మరయు నిత్యకర్మమువారి; కది తలంప,
వార లెంతయు నధములు గారె మనకు? 121

తే. వారి సమయసంకేత మెవ్వం డెఱుంగు?
గౌరవాస్పదు లనఁ బాపకర్మము లనుకొ;
అఘుభరంబునఁ గాకున్న, నట్టివారు
ప్రజను మోమెత్తి చూడనోపమి యదేల ? 122

ఆ. వైభవమును గౌరవముగ భావించెడి
పండితోత్తములకు వా రఖండ
గౌరవాస్పదులుగఁ గాన్పించెదరుగాక,
వాస్తవమున గౌరవంబు సున్న. 123

తే. సూనృతదయావివేకముల్ శూన్యములుగ,
వంచనావృత్తిఁ బూని జీవించువారుఁ
దేరసొత్తు భుజించుచుఁ దిరుగువారె
కాని, పౌరుషవంతులు కారు వారు. 124

క. బరువెక్క దేహము, మనో
హారంబు లేకాద శేంద్రియము లుండియు, లే
ని రహిన్ వర్తించెద; రుప
కరణంబులు లేక బ్రతుకఁగలరే వారల్? 126

తే. * వారి శీలం బెఱుంగక, వట్టివిద్య
నేల పొగడ? పెక్కండ్రు డిగ్రీల ప్రక్క,
డిగ్రి యనుటకు గుర్తగు డీని జేర్చి
కొనవలయు, డిగ్రి శీలంబు గుఱుతు గాఁగ. 126

* 'విద్యాశీలము' లనెడి యనుబంధము చూచునది.

తే. సహజగుణవృద్ధి గావించు, సదసదాత్మ
కం బయిన శీలమును మార్పఁగలదె విద్య?
సహజదుష్టులయెడ దానిచర్యఁ జూడ,
వెఱ్ఱికోఁతికి సివమెత్తు విధము దోఁచు. 127

క. జాతీయనీతివిద్యా
పేతంబుగఁ జదువు చదువు విఫలం; బుదర
ప్రీతికరం బైనను, దు
ర్నీతులకుం బుట్టినిల్లు నిక్కువ మరయన్. 128

తే. వేషధారి యై వేఁపుల వెంటఁ గొనుచు
మృగయుఁ డెవఁడేని వచ్చి దుండగము సేయ,
వాని యాటోపమును గాంచి భ్రమయఁదగదు;
వారి నిజమైన స్థితిఁ జూడవలయు నింట. 129

తే. ఇంటిపేరు కస్తూరివా; రింతెకాని,
ఇంటినిండ గబ్బిలముల పెంటకంపు;
వారి నిజమైన స్థితి యిది వాస్తవమున;
ఇది యెఱుంగక మోసపోయెదము మనము. 130

తే. తమకు వంచకపదము స్వత్వంబు గాన,
వారు ధూర్తభావముఁ జూపువార లెపుడు;
మనయెడల నామవాచకమాత్ర గాని,
వారియెడఁ దత్పదము గుణవాచకంబు. 131

తే. తాదృశులు వారిలోఁ గూడఁ బదవులందుఁ
గలరు విశ్వాసపాత్రులై; కాకయున్న,
తొల్లి తోఁకలు గల వను దొడ్డమతము
వారిలో నెట్లు వ్యాపించి ప్రబలఁగలదు? 132

తే. 'తోఁక గోసి సున్నము వెట్టుదు' రను మాట
కర్థ మేనియుఁ గాలేదె? యకట! పండి
తుఁడవు—మఱచితి—'స్కాలర', వొందుపుదప్పె;
నిరసనము దాని కర్థంబు, నేర్చుకొనుము. 133

తే. వారి భాషావిధము కూడ బైలుపఱచు
వారి ధూర్తభావంబు నవార్వరిగాఁగ:
వాక్సరణి వేఱె, యర్థంబు పక్కి వేఱె;
ఇటులె వారల త్రికరణవృత్తి యెసఁగు. 134

తే. కాననే, వారు నమ్మి స్వాధీనమైన
జీవులను దోల్తఁ జెల్మి నీక్షించి, తుదకు
తోఁక గోసి సున్నము వెట్టుదురు; విశేష
కలుషచిత్తులు, వారలఁ దలఁపరాదు. 135

ఆ. ఒరులతోఁక నూచి యోర్వఁజాలక తమ
తోఁకలేని కొఱఁత తొలఁగ దనుచు
శ్వముఖవివిధ జంతుజాలంబునకుఁ దోఁక
గోయుచుంద్రు పరులు కుటిలమతులు. 136

తే. పరుల నష్టంబె తమకు లాభముగ నెంచి
దుష్టులొనరించు నీపని తోఁచు లేక
రాచపీనుంగు పోదను ప్రాఁతనుడికి
ప్రబలమగు నిదర్శనముగఁ బరిఢవిల్లు. 137

ఆ. పావనముగఁ దాము భావించు గోవుల
తోఁక ముఖముకన్న దొడ్డ దనుచు
నరులు పూజసేయుదురు; గీనిఁ బరికింప,
వాలవైభవంబు స్పష్టపడదె? 138

తే. వాలహీనులౌ మానవుల్ వాలయుతుల
హనుమదాదుల సేవించు ననువు చూడ,
వాలయుతుల యాధిక్యంబు వాలహీను
మానవుల వాలవాంఛయుఁ గానఁబడును. 139

క. వాలం బన నాధిక్యము,
'వాలు మొలిచెనా?' యటన్న వాక్యము గనుఁడీ
లీలన్ మానవు లందఱు
వాలంబును గౌరవింత్రు భాషాసరణిన్. 140

తే. కుక్కలకుఁ దాము తోఁకలు గోసినంత,
వారల మతంబు విశ్వాసపాత్ర మగునె?
తోఁక లేని లోపంబును దొలఁచఁగాదె,
పెట్టుకొందురు తాము కౌపీన మొకటి. 141

తే. వాల మొక్కటి లేని లోపంబు దక్క,
నరులు చేష్టలయందు వానరులె సుంతు;
కుంచెవలె నొప్పు మనతోఁక మంచి నెంచి
కుచ్చులను బెట్టుకొనియెద రిచ్చ దీఱ. 142

తే. ఇదిదనుక దొంగలట్లు గ్రహించిపట్టి
మర్మము ల టుండ, వా రింక నోర్మిమీఱ
మృగములను జూచి నేర్చుకోఁదగిన మహిత
ధర్మమున్నది దాంపత్యకర్మమందు. 143

తే. నరులు పూర్వోక్తమగు సద్గుణంబు వదలి
దుర్గుణములు మాత్రము గొన్న దోషమునను
వార్ధకము వచ్చునందాఁక బ్రదుకలేరు;
కాన, నిర్జరు లగుట యక్కజమె వారు? 144

తే. గుణవిశేషంబులను బట్టి కుర్కురములు
మనుజులకె సమీపజ్ఞాతు లనఁగవచ్చు,
రూపసాదృశ్యమాత్రనిరూపణమున
మనకు సన్నిహితజ్ఞాతు లనుట తగునె? 145

తే. భూరిదాస్యంబును, సజాతివైర, మమిత
నైచ్య మనియెడి సహజగుణత్రయంబు
మనుజులకు శ్వానములకు సమాన మనఁగ,
తేటపడకున్నె వారి జ్ఞాతిత్వమిలను? 146

తే. శ్వానమానవసంబంధ బాంధవంబు
జ్ఞాతితాధిక; మటు కానినాఁడు, నరులు
తోడిమనుజుల కష్టంబు దొలఁచకుండ,
సల్పుదురె వాని కఖిలోపచారములను? 147

తే. కాలభైరవవాహన గౌరవమున
శ్వానవిగ్రహములకుఁ బూజల నొనర్చు
వారలు, సజీవశునకాళిఁ జేరనీక
తఱిమికొట్టెద; రిది కూడ ధర్మమౌనొక్కొ? 148

తే. మనుజులందును ధనికుల మార్గ మరయఁ
గను విచిత్ర, మొకండు కుక్కలను బెంచు
కొఱకు ధనమును వెచ్చింప, మఱియొకండు
శ్వానముల జంపుపనికి ద్రవ్యము నొసంగు 149

తే. ఈదృశపరస్పరవిరుద్ధవృత్తి గలుగు
మనుజపశువుల * భక్ష్యుల ఘను లటంచు

---

* తినఁబడు జంతువు తన్నుఁ దినెడి జంతువుకన్న క్షుద్ర మని సిద్ధాంతము.

అజ్ఞుఁడేనియు వచియింపఁ డన్న, నింక
తదనుజీవులఁ గుక్కలఁ దలఁపనేల? 150

తే. పరిచితు నయోగ్యుఁడేనియుఁ బ్రక్కఁ జేర్చు,
అపరిచితు యోగ్యుఁడేనియు నఱచి తఱుము,
వాతఁ గొట్టెడివానినే ప్రీతిఁ జూచు;
కుక్కలకుఁ దమ ప్రభువుల గుణము లబ్బె. 151

తే. ఒరుల నసహాయులను నిరాయుధులఁ గాంచి,
కదిసి పైఁబడి చంపునిష్కారణముగ;
ఎదిరి బలవంతుఁడేని వంటింట నఱచు;
కుక్కలకుఁ దమ ప్రభువుల గుణము లబ్బె. 152

తే. పల్లెరమునఁ బాయస మున్నఁ బుల్లె నాఁకు,
కడవెఁడు జలంబు లున్నను గతుకుచుండు;
ఎటులొ సింహాసనము లభియించుఁగాక,
వెనుకటి గుణంబు మానునే శునకములకు? 153

తే. కట్టఁబడి కొట్లువడి యింత కడుపుకూటి
కొఱకు స్వాతంత్ర్య మెల్లఁ బోఁగొట్టుకొనెడి
కుక్క లవి తోఁక గోయించుకొనుటె కాదు,
చావ మొత్తించుకొనును బజాఱులందు. 154

క. విశ్వాసఘాతుకము నర
పశ్వాశ్రయ మెపుడుఁ గోరి ఫలముగ నకటా!
విశ్వాసపాత్రములు న
ర్విశ్వాసము లిట్లు కష్టపడు దాస్యమునన్. 155

క. ఈ వన్నెయు నీ వాసియు
నీవంటి మహాత్ములకును నీ జ్ఞాతులకున్

గావలయుఁ గాక, నిక్కము
గావలదవి వలదు నా పగతురకునైనన్. 156

తే. కాకులను గ్రద్దల నదల్చు కాలమందు,
మక్షికాదులం దోలు సమయమునందు,
హావభావంబులను జూపు నవసరమున,
మనసు వాలంబు లేని జీవన మ దేల? 157

తే. ఏకరణిఁ గన్న, జంబుకసృష్టియందు
తోఁకకస్న శృంగారంబు తోఁపరాదు;
అంధుఁ డెవఁడేని కనలేని యంతిమాత్ర,
దాని చక్కఁదనమునకుఁ దక్కువగునె? 158

క. సాజం బగు శృంగారము
పోఁజెల్లునె? గ్రామ్యవాదములు పొసఁగునె? రా
రాజన్మణి గుణ మెఱుఁగక,
గాజు లమూల్యంబు లనుట కార్యమె తలఁపన్? 159

తే. వెక్కిరించును దెచ్చికోల్చక్కఁదనము,
సహజసౌందర్యమున కది సాటి గాదు;
తెల్లపడఁగోరి యొకపూఁత వెల్లవేయ,
ఒడలు పొక్కుటె కాదె ప్రయోజనంబు? 160

ఆ. నివు 'నంది' యనిన, 'నిజము, నంది' యటంచు
నీవు 'పంది' యనిన, 'నిజము, పంది'
యని వచించునంత యంధులే యీ సభా
సదులు, నీ క దెంత పదవి యున్న? 161

క. ఈసభఁ గూర్చుటకై కృషి
చేసితివని నిన్నుఁ బెద్ద సేయుఁగ, విబుధా

గ్రేసరులం జూపెదు; నర
వాసన నీగుణము పట్టువడియెనె? చెపుమా. 162

తే. ఇపుడె యింతలు సేసితి, వేమి సెప్పు!
ఇంక దీనికై యొకసంఘ మేఱుపఱచి,
దాని కగ్రాసనాధిపత్యము వహింతు
వేని, యిటుచక్ర మటు త్రిప్పవే చెలంగి? 163

తే. జనులు సమ్మతిపైఁ జేసికొనఁగఁదగిన
సాంఘికాదికధర్మసంస్కారములకు
రాజుసాహాయ్యమేల? వారల కనిష్ట
మైన కార్యంబు సేయునే యతఁ డెఱింగి? 164

తే. దూష్యమైన దాత్కాలికతుచ్ఛసుఖము
నియమభంగైకలబ్ధమై నెగడుచుండు;
నీమతంబున నదియుఁ గాన్పింపదకట!
వ్రతము చెడినను, దక్కంగవలదె ఫలము? 165

క. నిను ఘనుఁడ వనుచు సంస్తుతి
యొనరించునుగాక, నిష్ప్రయోజనముగఁ దోఁ
కనుగోయు బాధ కోరిచి,
తన నెత్తురు కనులఁ జూడఁదలఁచునె యెవఁడున్? 166

క. పేరున కాసయు మతని
స్వారతయుం దెలిసె నిపుడు స్పష్టముగ; బలా
త్కారములకెల్ల మూల మ
పారానర్థంబు స్వార్థపరతయ కాదే? 167

తే. విశిధసంస్థ లింటింటను వెలయఁజొచ్చె;
కపటనాటకుల్ స్థితిశూన్యగౌరవార్థ

మగు క్రియాశూన్యపదవులు తగవులాడి
పంచుకొను టొండె వాని యవశ్యఫలము. 168

క. ఆలస్యముగా వచ్చుట,
కాలూనకమున్నె పోవఁగడఁగుట, సభ యా
నాలోచనె వెడలుట, యీ
కాలపుఁ బ్రముఖత్వమునకు ఘనతకు గుఱుతుల్. 169

తే. మద్యపాననిషేధకమహితసభల
పూతిగంధంబు ఘుమ్మని పొలయుచుండు;
జంతుసంహారనివారకసభలయందు
దొడ్డదొడ్డ యెముకలతుంట్లు దొర్లుచుండు. 170•

తే. వైశికవినోద వైముఖ్యవాది సభల
రేఁగి మేహక్రిముల్ ప్రసరించుచుండు;
సాంఘికాదికధర్మసంస్కర్తృసభల
దట్టమగు కపటము పైకిఁ దట్టుచుండు. 171

ఆ. తిండిపోతుసభలు కొండాడుకొను సభల్
మెండు గలవు, వాని నుండనిండు;
సభలరీతి దెలిసె, సంఘంబు లీదృశ
సభల జరపుకొఱకె స్థాపితములు. 172

తే. అఖిలపావనదేవాలయములు కూడ
జారతావైశికములకు సాయపడఁగ,
స్వార్థపరతమై స్థాపింపఁబడెడి సంస్థ
లరయ నీగతి వర్తించు టబ్బురంబె? 173

తే. పత్రికలయందుఁ దమపేరు పడఁగవలయు;
శిలలపైఁ దమనామంబు చెక్కవలయు;

ఠీవిఁ దమ విగ్రహము ప్రతిష్ఠింపవలయు;
మృగపతి యెఱింగి బిరుదంబు లీయవలయు. 174

తే. ఏవిధమునఁ జూచిన, నిపు డెల్లయెడల
ఇవె కదా పెద్ద లనువారి యీప్సితములు!
పదవికై వారు పడియెడి పాటు కాని,
కార్యగౌరవ మింతేని కానరాదు. 175

ఆ. రాజభాష ప్రజకుఁ బ్రజభాష రాజున
కెఱుకపడమిఁగపటవృత్తిఁ బూని,
ధర్మమర్మములను దార్మాలుగాఁ జెప్పి
కార్యసిద్ధి గాంత్రు కలుషమతులు. 176

తే. క్షురకరజక కృపాలబ్ధ గురుత మీఱ
సరగ సంస్కర్తల మటంచు సభల కెక్కి,
పేరుపెంపుల కూరు మూపెద; రిఁ కేమి?
నేతిబీరకాయలు వారినీతు లెల్ల. 177

ఆ. అధము లధికులట్లు లాడంబరము సేయు,
అధికు లధికులుగనె యధమవృత్తిఁ
గైకొనంగ, భువిని గపటసంస్కరణంబు
కన్న సాధనంబు కలదె యెందు? 178

తే. అజ్ఞులు కుయుక్తిచేత ననర్హపదవి
గాంచి కార్యసౌలభ్యంబు కాంక్షచేసి,
జ్ఞానసంపాదనంబు కష్టంబు గాన
సంస్కరణమిష సర్వనాశన మొనర్త్రు. 179

తే. సాంఘికాదిక ధర్మసంస్కారములకు
ముందడుగు వేయువారు మున్ముందుఁ, దమకు

త్రికరణక్రియాశుద్ధి సిద్ధించుకొనుటకు
చేసికొనఁదగు నాత్మసంస్కృతిని దారె. 180

తే. మున్ను పలుమాఱు సంస్కృతి గన్నమాత్ర
మరల ధర్మముల్ తప్పక మాఱవలెనె?
పరులు తమ లోపములఁ జక్కఁబఱచుకొన్న
మనము స్వగుణంబులను మార్చుకొనఁగవలెనె? 181

క. బడిబడి స్థితిగతులకుఁ దగి
యడరెడు నన్నిటను భేద మాయా చోట్లన్;
పిడుగునకు బియ్యమున కొ
క్కఁడె మంత్రం బనిన, నేఁడు గణ్యం బగునే? 182

క. తనకుం దెలియనియది తే
దని, తన యెఱుఁగనివి తప్పు లని, పండితనిం
దనమె స్వపాండితి గుర్తగు
ఘనునకు మార్పే గుణంబుగాఁ దోఁపఁదగున్. 183

ఆ. ఎవని యంతరాత్మ యేరీతి బోధించు,
నాతఁ డట్లు సేయనగు నటంచు;
తమమతం బిఁ కేమి? తల కొక మతి మయ్యె!
ఇదియు నొక మతంబె యెంచి చూడ? 184

క. అకటా! మంచిచెడుగు లెం
చక యిది యాధారముగను జనములు 'నాయిం
టికి నేనే బెద్దను, పి
ల్లికి నామము 'పెట్టు' మంత్రు, లెస్సయ కాదే? 185

ఆ. పోయె, నాఁడె పోయెఁబో భక్తివిశ్వాస
గౌరవంబు లెల్లవారియెడల;

గురులుఁ బతు లిఁ కేడ? సిరి యంటకున్నను,
జీడి యంటకున్నె శీఘ్రగతిని? 186

తే. శీలసహవాసవిద్య లీ క్షితితలమున
పదుగురందేని సమముగాఁ బరఁగ; వదు
నొక్కొకటిచేతఁ గూడ మార్పొందుచుండు
నంతరాత్మ ప్రమాణ మెట్లగునొ కనుఁడు. 187

తే. మఱియొక విశేష, మొగులకు మాచి దనుచు
తాము మాత్రము సేయ; రీ తగవ దేమొ?
ఇపుడు నీయెడ నటు గామి నేమి యయ్యె?
కన్నొకించుక తెఱచి లోకంబు గనుము. 188

తే. సర్వసంస్కరణంబుల సహజముగను
కాల మొక్కటియే తీర్పఁగలిగియుండ,
దాని కని పాటుపడెడి స్వార్థపరమతులు
కటికవారును పరులు మేఁకలును గారె? 189

తే. 'దున్నపో తీనినది, యన్న 'దూడఁ గట్టి
వేయు' మను నధికారి వివేక మేడ?
వెఱవరి త్రికాలవేది గావింపఁదగిన
సాంఘికాదికధర్మసంస్కరణ మేడ? 190

క. అధికారులు లోకంబున
కధికారులు; వారు సాంఘికాదికజనతా
విధినిర్ణాయకు లగుదో,
అధికారము గోరి చెఱుతు రన్నియు నొకటన్. 191

ఆ. ఎవ్వఁడేని న్యాయ్యదృష్టిచే 'నిది కూడ'
దన్నఁ, బెక్కు మిషలు పన్ని వాని

బ్రతుకు తెరువుఁ జెఱుచు రతిసీచులై! వారి
తోడఁ బ్రతిఘటింపఁ దొడఁగు నెవఁడు? 192

క. భీతిజనితజనమౌనముఁ
బ్రీతికృతాంగీకృతిగను, వికసైకాగ్ధో
పేతస్తోత్రము సత్యస
మేతముగను, గొని భ్రమించు మృగరాజెపుడున్. 193

తే కన్నగాంద్రను చీఁకటి గాచునట్లు
పదవి కపటసజ్జనులఁ గాపాడుచుండు;
వంచితాజ్ఞానదుర్బలత్వములు కూడ
వంచకాళీకయోగ్యత వఱలఁజేయు. 194

క. ఇదె కద త్వాదృశు లెదొ యొక
పదవికి వచ్చినది మొదలు పైకొని విజయ
ప్రదముగ కాలము గడపుచు
బ్రదుకుటకుం గల కతంబు వంచకవర్యా? 195

తే. పండితుల కాత్మగౌరవ ముండునేని,
ధనికులు వివేకవృత్తిఁ గైకొనదరేని,
మృగపతి గుణగ్రహణదీక్ష నెనఁగునేని,
చెలఁగునే వంచకాధికారుల దురాశ? 196

తే. రాజు వంచితుఁ డైనంతఁ బ్రజలు కారు;
ప్రజలు వంచితు లైనంత రాజు కాఁడు;
ప్రజను రాజును వంచించు ప్రౌఢి యున్న,
చెలఁగి దేవుని నీవు వంచింపఁగలవె? 197

ఆ. కాలధర్మనియతిఁ గాదనరా; దల్ల
కర్మసాక్షి కన్ను గప్పరాదు;

ఐహికాధికార మయ్యెడఁ గొఱగాదు;
కర్మఫలము విడదు, కట్టికుడుపు. 198

తే. నిన్ననఁగ నేల? కట్న మీకున్నఁ గవలి,
‘కులము చెడె’ దని బెదిరించు గురు లొకింత
ప్రజకు మతమును బోధించు పాపమునకుఁ
బోవునెడ, నిట్టి నీతులు పుట్టఁగలవె? 199

తే. తేరసొత్తు పెంచిన కండలిమురు దీఱ
పని యొనర్పక సోమరితనముఁ బూని,
మత మనుచు దేశహితవిఘ్నకృతు లొనర్తు
వారలు దురాశచే నధికారులట్లు. 200

ఆ. ఆశ్రమము తురీయ మనుట మాత్రమె కాని,
రాజభోగములను గ్రాలుచుంద్రు;
‘తలలు బోడులైన, తలఁపులు బోడులా?’
యనెడి మాట సార్థ మయ్యె నిపుడు. 201

తే. విహితషోడశకర్మముల్ వృత్తిమాత్ర
కారణము లయ్యె; నైచ్యం బపార మయ్యె;
కలితషట్కర్మములు, ప్రతిగ్రహము దక్క,
నంతరించె; మతం బన్న నాస్థ యున్నె? 202

తే. జగతి ‘సామాన్యవిప్రుండు చావుఁ గోరు’
ననెడి లోకోక్తి సార్థక మయ్యె నేఁడు;
‘ఎట్టులైనను గోదానమే’ యటంద్రు,
వీరలు పురోహితులు, మతాపేక్ష యున్నె? 203

తే. శిష్యవిత్తాపహరణైకచింత గలుగు
గురువు లెందఱుండిన, నేమి గుణము గలుగు?

శిష్యహృత్తాపహారణైకచింత గలుగు
సద్గురుం డొక్కఁడేసియుఁ జాలు మనకు. 204

క. గుడిపేరువెట్టుకొని యె
క్కుడి ధనమును నపహరించి, కనుకట్టుగ ము
క్కుడివేడ్క లొనర్తురు క
ట్టిఁడి జనులు; మతోపకృతి ఘటింపఁగరాదే? 205

క. అధికారియాచకావళి
కధమబ్రాహ్మణుల కనయ లగు వేశ్యలకున్
విధిగా నొసఁగు ధనంబున
సధర్మదేశోపకృతులు సలుపఁగరాదే? 206

తే. దంపుగకు చేత జిక్కిన ధనము వెట్టి
చెడుగె కాని జనుల్ మంచి సేయ రెపుడు,
దాఁచెదరు కూడఁ గొనిపోవఁ దలఁచినట్లు;
తమకుఁ దోఁచ, దొరుల్ సెప్ప తగవు వినరు. 207

తే. పెద్దల మటన్న గర్వంబు పెంపువలన
పేరునకె కాని బైటికి రారు; ముద్దు
టుంగరపు మొట్లనే కాని యొప్పుకొనరు;
మంచిమాటల వారు మన్నించువారె? 208

తే. భీతినొండె, ఫలాపేక్షచేతనొండె,
ప్రీతి నేపని సేయ; రాభీలదురభి
మానదురహంక్రియలె యభిమానవిద్య,
లిట్టివారల యున్కిచే నేమి ఫలము? 209

తే. స్వార్థభంగభయంబున, సత్కృతు లని
తమ యెఱింగిన పనులు సైతము నొనర్ప;

రిట్టివా రెల్ల పెద్దలై యొసఁగుచుండ,
మనకు సాంఘికసౌఖ్య మేమాత్రిఁ గలుగు? 210

తే. దాని నటు లుండనిమ్ము, కొందఱు మహాత్ము
లిపుడు సేయుచున్నటు లీవు మృగకులేంద్ర
మోసపుచ్చి తొల్తనె ధర్మశాసనముగ
దీనిఁ దేనైతి; నిన్ను నుతింపవలయు. 211

తే. నీవలెనె మాకు ననుభవనీయ మైన,
అనుమతం బగు నీ వినూతనమతంబు;
కుప్ప గాల్చి పేలా లేఱుకొంద మపుడు;
దాని కిపు డేమి తొందర? తాళుమయ్య. 212

తే. ఉన్న తోఁకలు పట్టి కోయుటయు, లేని
తోఁకలను గట్టుటయు సంస్కృతులె తలంప?
కష్టనష్టదౌష్ట్యములకుఁ గారణంబు
దేశదారిద్ర్య; మది తీర్పఁ దివురరాదె? 213

తే. స్థలబలము స్వార్థపరతకు సాయపడఁగ,
జంబుకేతరవంచకస్వాము లెల్ల
తొలుత మృగనాథు కృపకుఁ బాత్రు లయి తాము,
మనల దిగఁద్రొక్కి యున్నతి గనిరి తుదకు. 214

తే. అఖిలపదవులు వా రటు లాక్రమించి
స్వాధికారబలంబున ప్రబలు లైరి;
అది కతంబుగ శాఖాంతరాభ్యుదయము
స్వప్నసంపదవోలె నసాధ్య మయ్యె. 215

ఆ. అంతె కాని, వారి యసూధిక్యమును మన
యల్పతయు నసత్యజల్పితములు,

అపహ్నుతై కరతుచ్ఛార్థకల్పితములు,
వాని నమ్మి యిట్లు భ్రమయఁదగునె? 216

ఆ. మనసు కనులు తెఱచి మన యభివృద్ధికై
కూడి సాగుపనుల కూడ దంచు
వార లిపుడు ఘోషించు వాదముల్ పరికింప,
వారి యజ్ఞానంబు స్పష్టపడును. 217

తే. కనఁగ, వ్యక్త్యభివృద్ధి శాఖకు బలంబు;
సకలశాఖాభివృద్ధి జాతికి బలంబు;
అవయవాభివర్ధనము వ్యక్తికి స్వస్థ మగుట
రోగ మగుఁ గాని, యెట్టు లారోగ్య మగును? 218

తే. అవని నేకోదరత్వంబు నొసఁగి యొక్క
నేక భాషానుబంధంబు నెంచు; గాన
శాఖ లెయ్యెడ, భాషానుసరణ లైన,
కరము బలవత్తరము లగుచు నలరవిల్లు. 219

తే. శాఖలను బట్టి వని విభాగ్య మగునే?
వ్యక్తులును శాఖలును జాతి యవయవంబులు;
పరుల భేద ప్రయోగంబు పాటు చెప్పు,
స్థానికస్వాతంత్ర్యసమును వ్యర్థ మగును. 220

క. ఏకీభావము లేకను
మూకీభావమున మనము మొఱపెట్టుమి, నే
కాకులు సైతము మన తల
పై కెక్కి యవజ్ఞ సేయ వలనుపడదొకన్. 221

తే. పనికిమాలిన పనులకు ప్రాకులాడి
చేతఁగాని పరాభూతి చెందనేల?

అందఱుముఁ గూడి మృగరాజు నాశ్రయించి
యడిగి ప్రత్యేకవనసీమ వడయరాదె? 222

తే. చీమలను జూచి మన మెల్ల సిగ్గు గాంచి
ఐకమత్యకృషిస్ఫూర్తి నలరరాదె?
చల్లకై వచ్చి ముంత దాఁచంగ నేల?
లెండు, కార్యభారముఁ గైకొనుండు, రండు." 223

ఫలితార్థము.

తే. అని యుపన్యాసఖండన మాచరించి
యుచ్చరింప, నా వృద్ధుని మెచ్చుకొనుచు
సభికు లయ్యెడఁ దన కవజ్ఞను ఘటింప,
నగ నుపన్యాసకుఁడు తలవంపు గాంచి, 224

తే. పూర్వవాసనచేఁ దోఁక ముడుచుకొనఁగ
బోయి, యది యేమి గని తెల్లఁబోయె నకట!
పైకి గంగద్దువేషంబు వైచినంత,
మహిని నైసర్గిక గుణంబు మార్పఁ గనునె? 225

తే. తనదు నగ్రాసనాధిపత్యంబు మాట
రాక యుండిన నింతలు రా వటంచు,
సభ్యధర్మంబు లెఱిఁగిన జాణ గాన,
మిన్నకుండెను గ్రుక్కిళ్లు మ్రింగుకొనుచు. 226

తే. నిశ్చితార్థోపపాదననియతియందు
తదనువాదనాదులయందు తాము గూడ
గౌరవింపఁబడుదు మంచుఁ గాచియున్న
యేతదర్థనిమంత్రితు లేవు దక్క, 227

క. ఆశాభంగము ముఖకళ
నాశన మొనరింప, ముసలినక్కయును గను లో
లో శపియించుచుఁ, జనిరి గృ
హాళ నుపన్యాసకుని సభాధిపుఁ గనుచున్. 228

తే. ఎంత తిరిగి చూచినను, 'పోనేల? రండు,
కూరుచుండుఁ' డటన్న వాక్కు వినరాక,
ఆత్మ రగులు నాశాభంగ మధిక మగుచు,
తిరిగి చూడక వార లేఁగిరి బిరాన. 229

తే. ఇంతలో సభ్యుఁ డెవఁడో 'ప్రత్యేక గోష్ఠి
వాద మప్రస్తుతం' బని పరిహసించె;
మరొకఁ 'డప్రస్తుతవివేక, మరసి చూడ,
ప్రస్తుతావివేకముకన్న భావ్య' మనియె. 230

## అగ్రాసనాధిపత్యము

తే. అంత, స్వప్నమందేని సాధ్యంబు కాని
నాసిఁ దన కొసంగిన యుపన్యాసకుండు
గాంచిన పరాభవంబును గాంచి, మోము
మూచ్చుకొని సభాధిపుఁ డట్టె యుండిపడుచు, 231

తే. తన కృతజ్ఞత మొఱయఁ జేతనయినంత
సాయపడఁ జూచెఁ గాని, యా సమయమందు
వృద్ధజంబుకఘాతినో, బుద్ధిహీన
తాత్రినో కాని, నాకి నో రాడదయ్యె. 232

తే. "అకట! నే నీ ముసలి లేచినపుడె లేచి,
'ఒగులు మాటాడరా' దని యుంటినైతి;

పిదప 'నిటు లాడరా' దని గనుమనైతి;
అలసమతి నైతి; హితుఁ డేమి తలఁచువాఁడొ? 233

తే. 'ఆతఁడగ్రాసనాధిపుఁ డైనయెడల,
నన్నుఁ గార్యదర్శిని జేయకున్నె?' యనుచు
పొంగుచుంటిని, నా పొంగు క్రుంగిపోనె;
చెఱచుకొంటిని కార్యంబు చేతులార." 234

తే. అని వగచి యొట్టకేలకు సతఁడు లేచి,
తన యుపన్యాసకుని ముఖప్రీతికొఱకు
ధైర్యము వహించి పదములు తడఁబడంగ
గొంతు సవరించుకొని యిట్లు గొణఁగఁదొణఁగె: 235

తే. "ఇప్పటికె భోజనమువేళ దప్పిపోయె,
ఐన, మీ రాఁగవలసె రవంతసేపు;
ఉభయవాదంబులను వినియు నిఁక మీకు
నేను జెప్పెడి దేమి? మన్నింపవలయు. 236

తే. ఇంక నొకమాట చెప్పి ముగింతు వినుఁడు,
గూఢముగ నింతకన్న నెక్కువయు తిట్టు
కొన్న, నింత స్పష్టంబుగ నెన్నఁడైన
తిట్టుకొందురె సభ్యులు ధీరమతులు? 237

తే. క్రొత్త యన్నంతనే, ప్రాతికూల్యమొదవు;
కాని నే, సంఘ మేర్పాటు కావలయును;
దాని యగ్రాసనాధిపత్యము వహింప,
మన యుపన్యాసకునికన్న ఘనుఁ డెవండు? 238

తే. మానముఁ బరస్పరస్తోత్రమండలులును
మానరక్షణోపాయముల్ గా, సుదగ్ర

పదవులం దున్న యజ్ఞులవంటివాఁడె
మన యుపన్యాసకుఁడు, పెక్కుమాట లేల?" 239

## ఉపసంహారము

తే. అని మరేమియొ చెప్పుచున్నంతలోన,
ఒల్లగుం పొకఁ డయ్యెడ గోచరించె?
సరగఁ దోఁకలు జాడించి సభ్యు లెల్ల
నగిరి దుముకంగ, సభ తాని ముగిసిపోయె. 240
క. పెట్టని విందుగ దొఱకిన
పిట్ట లుపాహారవిధికి వినియోగపడన్,
పట్టయి నుతికిన్, సభ య
ప్పట్టున సర్వాంగసౌష్ఠవమ్ముల వహించెన్. 241
తే. సభ కొఱంత తీఱెనె కాని, సభ్యులందు
పాప! ముపవాదకాదికపదవు లబ్బ
వని నిరాశచే ముం దేఁగిపట్టివారి
కిది మఱింత పశ్చాత్తాపహేతు వయ్యె. 242
తే. అత్తఱి శిలాప్రవర్ష మహామహాంబు
జరగెఁగాఁబోలుఁ బుష్పవర్షంబురీతి;
నాఁటఁగోలె నీ మన కథానాయకుండు
వెఱగుపడు నా స్థలము పేరు విన్నమాత్ర. 243
తే. ఐనఁ, దన పూన్కి నంతతో మానలేక,
కానిదానిఁ బ్రాఁకించు మార్గము గ్రహించి
ఇరుగుపొరు గూరులకు నేఁగి, దొరకునెడల
చెవి యొసఁగి మెత్తపడువారిఁ జేరఁదీసి, 244

తే. చెవి గోఱికి మాతుల్ విఱిచియుఁ, జేతనైన
యుపకృతు లొనర్చియును, మరియున్ వధూ...
ఇట వచింపరా—దింక ననేకగతుల
లంచము లొసంగియును మొదల్ వంచఁదొడఁగె. 245

తే. కరవరంబుని గడ్డి గఱచి యొట్టొట్టులో,
వెనుకఁ జింతపడెడి వెఱ్ఱివాండ్రు
నిల్లు లేవఁదీసి, తల్లిదండ్రులు వారు
గొల్లు మనఁగఁ, దోఁక గోఱుకుచుండు. 246

క. సాంఘికసంస్కారమున్
సాంఘిక ఖేదము ఘటించి, స్వార్థపరత ను
ల్లంఘింపలేక తానొక
సాంఘికసంస్కర్తయై ప్రశస్తి వహించెన్. 247

ఆ. అతిశయించి యిట్టు లాడంబరము సేయ,
మృగవిభుండు వాని మెచ్చుకొనియె;
మెచ్చి హెచ్చు పదవు లిచ్చెను; బిరుదంబు
లిచ్చె; నింతకన్న నేమి వలయు? 248

తే. మేల్కొనుండు! సాధుజనులార, మేలుకొనుఁడు!
మనుజవేషంబు దాల్చి యీ మాయనక్క
వచ్చినను వచ్చు నిము మోసపుచ్చుకొఱకు,
దాని యత్యాశ కంతంబు గానరాదు. 249

తే. వంచితుఁడు గాక స్వార్థైకపరులచేత,
అనవరతమును న్యాయంబు ననుసరించి,
సర్వజనసుఖావహముగ క్ష్మాతలంబు
నేలుఁగావుత జార్జిపృథ్వీశ్వరుండు! 250

శ్రీరస్తు

# విద్యాశీలము

కాళ్లకూరి గోపాలరాయ ప్రణీతము

ఊరియు విద్యచే సద్వృత్తి యడఁగుఁ గాని,
దుర్గుణము కేవలంబు సద్గుణము కాదు;
చ. నీరు పాలకల్మిని రంగు మాఱుఁ గాని,
పూర్ణముగ స్వచ్ఛమగు పయఃపూర మగునె? 1

చ. వితతహృదాలవాలముల వేళులు సాఁచిన శిలపాదప
ప్రతతి శశాఝలంబులఁ గరం బిగురించును బూచుఁ గాచు వి
స్తృతిఁ గను నంతెకా, ముసిడిచెట్లు రసాలఫలంబులన్ గసా
లతరువితానముల్ విషఫలంబుల నిచ్చునె యున్నఁదేనియున్? 2

తే. ఎపుడు దీపంబు తాఁ బ్రసరించునట్టి
గాజుకుప్పె వర్ణంబునఁ దేజరిల్లు;
అటులె విద్యయు శీలంబు ననుసరించి
పరిణమించుచునుండును బహువిధముల. 3

ఉ. వీరునిచేతికత్తి పృథివీతలరక్షణ సేయు; నద్దియే
క్రూరునిచేత నుండిన నకుంఠగతిం దెగటార్చు సాధులన్;
చోరునిచేత నున్నయెడ సూటిగఁ గన్నము వేయ యోగ్యమౌ;
భీరున కాత్మహాని నిడు; విద్యయు, నిట్టిద యెల్లరీతులన్. 4

---

ఇది యపూర్వసంఘసంస్కరణము నందలి ౫౪-వ పుటలోని ౧౨౬-వ పద్యమున కనుబంధము- ఇందు విద్యాశబ్ద మిప్పుడు పాఠశాలలలో బోధింపఁబడునట్టి విద్యను మాత్రమే సూచించుట కుద్దేశింపఁబడినది.

తే. ఎందు విద్యామృతమున కాకృతియు లేదు,
తాను పొందెడి పాత్రంబు దానిరూపు;
అంతె గాక, ప్రయోగంబు ననుసరించి
అదియె ప్రాణాంతకం బగు నమృతమయ్యు.

ఉ. శుక్తిపుటాంతరస్థ మయి శుభ్రజలాంబువు ప్రీతి ముల్లస
న్మౌక్తికమాగతిన్, సుగుణమండను నొందిన యల్పవిద్యయున్
శక్తికి మించి లోకులకు సత్ఫలదం బగు నన్న, దుర్గుణ
వ్యక్తఫణిన్ గళోచ్ఛలపయఃపరిణామముఁ దెల్పనేటికిన్? 6

చ. అపరిమితానుహింస్రమగు వ్యాఘ్రము వ్యాఘ్రమురూపె చూపనన్,
వపురనపాయరక్షకు నుపాయముఁ దాచుకొనంగవచ్చు: గో
వసనమునన్ జరించునెడలం దదపాయము దాఁటశక్యమే?
కపటసుశీలు మైత్రి కడుఁ గష్టము, తత్కపటంబు విద్యయే.

ఉ. గంతులు గట్టి దౌష్ట్యమున గాసిలి తా మడిగట్టుకొన్న రూ
పెంతయుఁ గొంప వర్తిలుచు నగ్నసుకూలమొ యుగ్ర వల్కలి
భ్రాంతులఁ జేసి లోకులను వంచకుఁడై తడిగుడ్డ నైచియో
గొంతులు గోయువారియెడఁ గోరని యాపద విద్యయే కదా! 8

---

అ. గురుహితంబు, కృష్ణకూర్మ గోపాలరా
య రచితంబు, సతిపవిత్రంబు,
సన్నుతం, బపూర్వసంఘసంస్కరణాఖ్య
నలరు గ్రంథ మిది సమాప్తమయ్యె. 251

విక్టోరియా జూబిలీ ముద్రాలయమున ముద్రితము, చిత్తూరు_1925.

# ప్రకటనము

## చంద్రరేఖావిలాపము—

వికటకవిపితామహుఁ డనఁదగు కూచిమంచి జగ్గకవి రచియించిన హాస్యరసప్రబంధరాజము. "ఈ కృతికి సమముగాఁ గృతి నేకవులును చెప్పఁజాలరని చెప్పుదము...". కాళ్లకూరి గోపాలరావు గారిచే పద్యరూపముగా సంస్కరింపఁబడినది. రెండవ కూర్పు.

వెల ప్రతి 1-కి రు. 0-14-0

## ప్రసన్నతపస్వి—

కాళ్లకూరి గోపాలరాయ ప్రణీతము. స్వతంత్రకావ్యము. ఆంగ్లేయమున గోల్డుస్మిత్ రచించిన 'హెర్మిట్'నకు తుల్యము. టెక్స్టుబుక్కు కమిటీ వారిచే అంగీకృతమైనది. రెండవ కూర్పు.

వెల ప్రతి 1-కి రు. 0-14-0

## నీతికథాసంగ్రహము—

కాళ్లకూరి గోపాలరాయ ప్రణీతము. పద్యాత్మకముగ వ్రాయఁబడిన కొన్ని 'ఈసప్పు కథలు'. మొదటి మూఁడు ఫారములకును పాఠ్యగ్రంథముగా నిర్ణయింపఁబడి ఆంధ్రదేశమందంతటను పఠింపఁబడుచున్నవి. ఎనిమిదవ కూర్పు, ఇరువదిమూఁడవ వేయి.

వెల ప్రతి 1-కి రు. 0-4-0

## [illegible]—

కాళ్లకూరి గోపాలరాయ ప్రణీతము. ఏడంకముల స్వతంత్రనాటకము. స్త్రీకి దశాపరిణామము అద్భుతముగా చిత్రింపఁబడినది.

(అచ్చగుచున్నది.)

గ్రంథ ప్రకాశకులు: విశాల్యా డిపోవారు

4, ఆచారప్పన్ సందు, జార్జిటవున్, మద్రాసు

# OPINIONS

**Dewan Bahadur K. Krihnasswamy Rao, C. I. E.,**
**Retired Dewan of Travancore:**

I read with interest your satire 'అప్రాచ్యసంఘసంస్కరణము' in Telugu Verse, on the reform activities of Indian communities. The verses are elegant and easy. You are apparently against mere preaching, which involves no sacrifice, and ostensible performance of public duties with purely selfish motives. Your chief object is to call forcibly the attention of the public to defects which ought to be removed. I hope and trust that your work may, to some extent, help the cause of real progress.

I wish you success in your patriotic undertaking.

**Principal C. Ramalinga Reddy, M. A., F. M. U.,**
**Maharajah's College, Mysore:**

"........I read your book with much interest; it is brilliant in parts, and there are passages in it which are likely to become proverbs. It is a satire of much merit and even more promise, and as such is well worth reading......"

**Mr. K. Sitarama Rao, M. A., National College,**
**Masulipatam:**

"I have read with intense interest your wonderful book 'అప్రాచ్యసంఘసంస్కరణము'. I feel sure it will serve as an eye-opener to most of our so-called reformers who consider themselves as leaders of the people......"

**Mr. K. Sivarama Das, Vidya Nidhi,**
**Editor and Proprietor, Ananda Chandrika, Bangalore:**

"......Your work has to be translated into many vernaculars. If you kindly permit, I shall translate it into Canarese and publish the same in my journal."— 21-4-20.